సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 1-8-2017

ట్రా‘ఫికర్’

నెల్లూరు నగరం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు నేడు ట్రాఫిక్ సలహా మండలి సమావేశం కానుంది.

..9లో






గృహాయోగం

- ఐదు పట్టణాలకు 11,631 ఇళ్లు మంజూరు
- ప్రాజెక్ట్ విలువ రూ.842.55 కోట్లు
- కేంద్రం వాటా రూ.174.46 కోట్లు
- రాష్ట్రం భరించాల్సిన మొత్తం రూ.174.46 కోట్లు
- లబ్ధిదారుల వాటా రూ.493.63 కోట్లు
- మంజూరు సరే.. నిర్మాణంపైనే అనుమానాలు

జిల్లాలోని ఐదు పట్టణాల్లో అందరికీ ఇళ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వం గృహాలు మంజూరు చేసింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వీటిని కేటాయిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇది సాకారమవుతుందో లేదోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గృహాల నిర్మాణానికి అనువైన స్థలం అందుబాటులో లేకపోవడం.. గృహ నిర్మాణానికి అయ్యే వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం వాటా భరించాలనే నిబంధన విధించడంతో సొంతింటి కల సాకారమవుతుందో లేదోననే మీమాంస పట్టణ వాసుల్లో నెలకొంది.





పట్టణాల్లో నిర్మించే ఇళ్ల నమూనా ఇది

కావలి :

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద జిల్లాలోని కావలి, గూడూరు, వెంకటగిరి, ఆత్మకూరు, నాయుడుపేట మున్సిపాలిటీలకు 11,631 గృహాలను మంజూరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు రూ.842.55 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేసింది. కావలి పట్టణానికి 4 వేల ఇళ్లు మంజూరు చేయగా, గూడూరుకు 751, వెంకటగిరికి 3,200, ఆత్మకూరుకు 938, నాయుడుపేటకు 2,742 ఇళ్లు చొప్పున మంజూరయ్యాయి. కాగా, ఇంటి నిర్మాణానికి ఒక్కొక్క పట్టణంలో ఒక్కో ధర (యూనిట్ కాస్ట్)ను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం. కావలిలో యూనిట్‌కు రూ.7.44 లక్షలు, గూడూరులో రూ.7.01 లక్షలు, వెంకటగిరిలో రూ.7.22 లక్షలు, ఆత్మకూరులో రూ.7.11 లక్షలు, నాయుడుపేటలో రూ.7.09 లక్షల

- మిగతా 2లో..



బెట్టింగ్ షో

- తామే కట్టడి చేయిస్తున్నామని ప్రకటనలు
- తెరవెనుక పోలీసులపై ఒత్తిళ్లు
- టీడీపీ పెద్దల తీరిది
- కీలక బుకీల కోసం కొనసాగుతున్న అన్వేషణ
- పరారీలో నెల్లూరు, కావలి నేతలు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు :

క్రికెట్ బెట్టింగ్ కేసుల వ్యవహారంలో జిల్లా టీడీపీ నేతల ‘షో’ తారస్థాయికి చేరింది. అధికార పార్టీ నాయకులు తెరముందు ఒకలా తెరవెనుక మరోలా నటిస్తున్నారు. జిల్లాలో బెట్టింగ్ భూతాన్ని కూకటివేళ్లతో పెకలించాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ సర్వశక్తులు ఒడ్డుతోంది. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ మొదటి మూడు ప్రాధాన్యత అంశాల్లో దీనిని చేర్చి ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా కేసు దర్యాప్తు సాగుతోంది. అయితే, బుకీల్లో అధికంగా టీడీపీ నేతలు, వారి అనుచరులే కనిపిస్తున్నారు. దీంతో వారిని ఈ కేసుల నుంచి ఒడ్డున పడేసేందుకు అమాత్యులు మొదలుకుని ఎమ్మెల్యేల వరకు పోలీసులపై వివిధ రకాలుగా ఒత్తిళ్లు తెస్తున్నారు. పైకి మాత్రం తామే క్రికెట్ బెట్టింగ్‌పై ఉక్కుపాదం మోపి, దోషులను కఠినంగా శిక్షించేలా చేస్తున్నామని మంత్రుల నుంచి పార్టీ జిల్లా అధ్యక్షుడు వరకు పదేపదే ప్రకటనలు ఇస్తున్నారు.

పోలీసుల అదుపులో 50 మందికి పైనే

జిల్లాలో బెట్టింగ్ వల్ల కోట్లు గడించిన వారు కొందరు ఉండగా.. పెద్ద మొత్తంలో సొమ్ము పోగొట్టుకుని బలవన్మరణాలకు

- మిగతా 2లో..

- 17 మందిపై క్రిమినల్ కేసులు
- 19 మంది వీఆర్వోల సస్పెన్షన్
- మార్క్‌ఫెడ్‌లో 10 మంది సస్పెన్షన్‌కు సిఫార్సు
- వణికిస్తున్న కలెక్టర్ నిర్ణయాలు
- బయటకు రాని అసలు దొంగలు





అండర్ గ్రౌండ్‌కు పసుపు దొంగలు


నెల్లూరు (అర్బన్) :

పసుపు కుంభకోణంలో మెక్కిన మొత్తాలను కక్కించేందుకు కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. 17 మంది ‘పసుపు’ దొంగలపై క్రిమినల్ కేసులు నమోదు కావడంతో వారంతా రహస్య ప్రదేశాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. మరికొందరిపై కేసులు నమోదయ్యే అవకాశం ఉండటంతో ప్రభుత్వాన్ని మోసం చేసి ప్రజాధనాన్ని మింగిన వారి వెన్నులో వణుకు పుడుతోంది. ఈ వ్యవహారంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమాదేవి ఇప్పటికే సస్పెండ్ అయ్యారు. ఇదే శాఖలో మరో 10 మందిపై సస్పెన్షన్

- మిగతా 2లో..

గురువుల బదిలీలకు సర్వం సిద్ధం

- జెడ్పీ నూతన భవనంలో కౌన్సెలింగ్
- బదిలీ కోరుతూ 7,695 మంది దరఖాస్తులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



సీసీ కెమెరాలు బిగిస్తున్న దృశ్యం

నెల్లూరు (టౌన్) : ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ మంగళవారం మొదలుకానుంది. స్థానిక పొదలకూరు రోడ్డులోని జిల్లా పరిషత్ నూతన భవనంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కౌన్సెలింగ్ జరగనుంది. బదిలీల కోసం మొత్తం 7,695 మంది గురువులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. వారిలో ఒకేచోట ఎనిమిదేళ్లు సర్వీసు పూర్తి చేసుకుని తప్పనిసరిగా బదిలీ అయ్యేవారు 4,761 మంది ఉండగా, రిక్వెస్ట్ బదిలీ కోసం దరఖాస్తు చేసుకున్న వారు 2,934 మంది ఉన్నారు. ఎస్జీటీలు 3,639 మంది ఉన్నారు. బదిలీల ప్రక్రియ ఈనెల 14 వరకు జరగనుంది. కౌన్సెలింగ్‌ను రెండు హాల్స్‌లో నిర్వహించనున్నారు. ప్రతిరోజు వెయ్యి మంది హాజరవుతారు. తొలిరోజు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలల హెడ్ మాస్టర్లు హాజరుకానున్నారు. 6, 7 తేదీల్లో పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి సీనియార్టీ జాబితాను జిల్లా విద్యాశాఖాధికారులు ఆన్‌లైన్‌లో ఉంచారు.

ఇవి తప్పనిసరి

- కౌన్సెలింగ్‌కు హాజరయ్యే ఉపాధ్యాయులు తప్పనిసరిగా సేవా పుస్తకం (ఎస్ఆర్) తీసుకురావాల్సి ఉంటుంది.
- ఎస్ఆర్ మొదటి పేజీలో పాస్‌పోర్ట్ ఫొటో అతికించి సంబంధిత అధికారి చేత సంతకం చేయించాలి.
- ఆధార్ కార్డును వెంట తీసుకుని రావాలి.
- స్పౌజ్ కేటగిరీకి సంబంధించి తాజా ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలి.
- స్పౌజ్ కేటగిరీ కౌన్సెలింగ్ సమయంలో భర్తను అనుమతించనున్నారు.
- ఆరోగ్య సంబంధిత అంశాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను రాష్ట్ర మెడికల్ బోర్డుకు పరిశీలనకు పంపిస్తారు.
- బోగస్ సర్టిఫికెట్లుగా తేలితే దరఖాస్తుపై కౌంటర్ సైన్ చేసిన సంబంధిత అధికారి, సర్టిఫికెట్లు పెట్టిన ఉపాధ్యాయులపై సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటారు.

ఏర్పాట్లు పూర్తి

కౌన్సెలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖాధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. రెండు హాల్స్‌లో ఉపాధ్యాయులు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేశారు. కౌన్సెలింగ్ కేంద్రాలతోపాటు, పరిసరాల్లో మొత్తం 15 సీసీ కెమెరాలను బిగించారు. జిల్లా పరిషత్ హాల్ లోపల, వెలుపల ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లో కలెక్టర్ ముత్యాలరాజు, డీఈఓ రామలింగం పర్యవేక్షించనున్నారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు, పీఈటీల సహకారం తీసుకోనున్నారు. తాగునీరు, టాయ్‌లెట్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఉపాధ్యాయ సంఘాల వారిని కౌన్సెలింగ్ కేంద్రాల్లోకి అనుమతించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. కౌన్సెలింగ్ విధుల్లో మొత్తం 80 మంది విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొంటారు. డెప్యూటీ డీఈఓలు, ఏడీలు, ఆర్ఎంఎస్ఏ, ఎస్ఎస్ఏ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఇక్కడ విధులు నిర్వర్తిస్తారు.

గృహాయోగం

▶మొదటి పేజీ తరువాయి

చొప్పున కేటాయించింది. ఇందులో ఒక్కొక్క ఇంటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.1.50 లక్షల చొప్పున (మొత్తం రూ.3 లక్షలు) సబ్సిడీగా ఇవ్వాల్సి ఉంది. మొత్తంగా ఐదు పట్టణాల్లోని ఇళ్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.348.92 కోట్లను సబ్సిడీగా భరిస్తాయి. ఇదిలావుండగా.. లబ్ధిదారుడు భరించాల్సిన వాటా విషయంలోనూ తేడాలు ఉన్నాయి. కావలిలో ఒక్కొక్క లబ్ధిదారుడు రూ.4.44 లక్షలు, గూడూరులో రూ.4.01 లక్షలు, వెంకటగిరిలో రూ. 4.22 లక్షలు, ఆత్మకూరులో రూ.4.11 లక్షలు, నాయుడుపేటలో రూ.4.09 లక్షల చొప్పున భరించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని స్వయంగా సమకూర్చుకోవడం లేదా బ్యాంకుల నుంచి రుణంగా పొందే వెసులుబాటు కల్పిస్తున్నారు. అంటే ఐదు పట్టణాల్లోని లబ్ధిదారుల తమ వాటా కింద రూ.493.63 కోట్లు సమకూర్చుకోవాలి.

కార్యాచరణే అసలు సమస్య

జిల్లాలోని ఐదు పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం 11,631 గృహాలు మంజూరు చేయడంపై హర్షామోదాలు వ్యక్తమవుతున్నా.. ఈ పథకం సాకారమవుతుందో లేదోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పట్టణాల్లో గృహాల నిర్మాణానికి అనువైన స్థలాలు అందుబాటులో లేవు. ఒకవేళ పట్టణాలకు దూరంగా ప్రాంతాల్లో స్థలాలను గుర్తించి గృహ నిర్మాణం చేపడితే ప్రయోజనం ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పట్టణాల్లో మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి కుటుంబాల్లోని వారు ప్రైవేటు ఉద్యోగాలు లేదా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఇలాంటి వారెవరికీ సొంతిళ్లు లేవు. పట్టణానికి దూరంగా వీరికి గృహాలు నిర్మిస్తే వృత్తి, వ్యాపారాల నిమిత్తం, దైనందిన కార్యక్రమాల నిమిత్తం నిత్యం పట్టణానికి వచ్చి వెళ్లడం కష్టతరమవుతుంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి రూ.1.50 లక్షల చొప్పున రూ.842.55 కోట్లను సబ్సిడీ కింద భరించాల్సి ఉంటుంది. ఆ మొత్తాన్ని సకాలంలో ఇస్తుందనే నమ్మకం కుదరటం లేదు. వివిధ పథకాల కింద గ్రామాల్లో పాత ఇళ్లను తొలగించుకుని కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో నిధులు విడుదల కావడం లేదు. దీనివల్ల ఎక్కడి నిర్మాణాలు అక్కడే నిలిచిపోయాయి. అటు పాత ఇంటిని కూలగొట్టుకుని.. ఇటు కొత్త ఇల్లు నిర్మాణం పూర్తికాక గ్రామీణ లబ్ధిదారులు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. పట్టణ గృహ నిర్మాణ పథకం విషయంలోనూ ఇదే పరిస్థితి తలెత్తుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పట్టణవాసులకు గృహయోగం సాకారమవుతుందో లేదోననే మీమాంస అధికారుల్లో వ్యక్తమవుతోంది.



ఇంటి భాగ్యం దక్కేనా : కావలి ఒకటో వార్డులోని మద్దూరుపాడులో పాకలో నివసిస్తున్న కుటుంబం

పట్టణాల వారీగా నిధుల వాటా ఇలా (రూ.కోట్లలో)

పట్టణం	మొత్తం నిర్మాణ వ్యయం	కేంద్రం వాటా	రాష్ట్రం వాటా
గూడూరు	52.65	11.26	11.26
కావలి	297.62	60	60
వెంకటగిరి	231.05	48	48
ఆత్మకూరు	66.78	14.07	14.07
నాయుడుపేట	194.45	41.13	41.13
మొత్తం	842.55	174.46	174.46

అండర్ గ్రౌండ్‌కు పసుపు దొంగలు

▶మొదటి పేజీ తరువాయి

వేటు వేయాలంటూ తాజాగా కలెక్టర్ ఆదేశాలిచ్చారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి ఇప్పటికే 19 మంది వీఆర్వోలు సస్పెండ్ అయ్యారు. పోలీసుల విచారణ అనంతరం మరికొంతమంది అక్రమార్కులపై కేసులు నమోదు కానున్నాయి. ఈ కుంభకోణంలో అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే అనుచరులు ఉండటంతో తమ వారి జోలికి రావద్దంటూ రెవెన్యూ అధికారులను ఆయన హెచ్చరిస్తున్నట్టు తెలుస్తోంది. రాజకీయ ఒత్తిళ్ల మధ్య అధికారులు నలిగిపోతున్నారు.

అక్రమార్కుల జాబితా ఇలా

ఏపీ మార్క్‌ఫెడ్ నియమ, నిబంధనల ప్రకారం ప్రకారం 17 మందిపై ఐపీసీ సెక్షన్ 504, 520, 506 కింద పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నిందితుల జాబితాలో వెంకటేశ్వరరెడ్డి, మన్నేటి వెంకటరెడ్డి, రాజశేఖర్, శ్రీకుర్తి రవీంద్రబాబు (దుత్తలూరు ఎంపీపీ), అంబటి సుబ్బారెడ్డి, వాకా సుబ్బారెడ్డి, ఎస్‌కే రియాజ్, ఎస్‌డీ జాఫర్ మొహిద్దీన్, అకుల్‌రెడ్డి, ఎం.లక్ష్మీనారాయణ, చంద్ర మధుసూదన రావు, కె.మాధవ్, ఎం.హజరత్‌రెడ్డి, పి.ప్రభాకర్, నాగోటి శ్రీనివాసులు, జి.వెంగళ్‌రెడ్డి, వెంకటరెడ్డి ఉన్నారు.

సస్పెండైంది వీరే

రెవెన్యూ విభాగానికి సంబంధించి వీఆర్వోలు ఎ.రవిచంద్రబాబు, బి.కేశవరావు, దయానందం, కె.నాగరాజు, ఎస్‌కే ఖాజావలి, బి.వెంకటేశ్వర్లు, బి.బాబూరావు, ఎస్‌కె.ఖాజామొహిద్దీన్, డి.రాజశేఖర్‌రెడ్డి, ఎ.వెంకటరత్నం, డి.చిన్నయ్య, మాలకొండయ్య, కృష్ణయ్య, పరిశుద్ధరావు, మనోహర్, సుధాకర్, జాఫర్‌సాహెబ్, లక్ష్మీనారాయణ, వెంగయ్య సస్పెన్షన్‌కు గురయ్యారు. ఉద్యాన శాఖకు సంబంధించి ఉదయగిరి అధికారి తేజ, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంతియాజ్ సైతం ఇప్పటికే సస్పెండ్ అయ్యారు.

వీరిపైనా వేటు

తాజాగా 10 మంది మార్క్‌ఫెడ్ ఉద్యోగులను సస్పెండ్ చేయాలంటూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ జాబితాలో మహేష్, మోహన్, లలితమ్మ, రాజ్యలక్ష్మి, కొండమ్మ, మధు, గురుప్రసాద్, కృష్ణారావు, వెంకట్, నాగేంద్రబాబు ఉన్నారు. మరికొందరిపైనా సస్పెన్షన్ వేటు పడే అవకాశాలున్నాయనే సమాచారం నేపథ్యంలో మార్కెట్ కమిటీ, మార్క్‌ఫెడ్ ఉద్యోగులు గజగజలాడుతున్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన పాత్ర పోషించిన టీడీపీ నేతలు మాత్రం కేసు నుంచి బయటపడేందుకు పైరవీలు నడుపుతున్నట్టు సమాచారం.

బెట్టింగ్ షో

▶మొదటి పేజీ తరువాయి

పాల్పడిన వారు ఉన్నారు. కీలక బుకీగా ఉన్న కృష్ణసింగ్ నెల్లూరు జిల్లాకే పరిమితం కాకుండా తన పరిధిని ఇతర రాష్ట్రాలకూ విస్తరించి భారీగా ఆస్తులు కూడగట్టారు. ఇటీవలే జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ బెట్టింగ్ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి బుకీల వేట ప్రారంభించారు. 10 రోజుల కిందట బెట్టింగ్ డాన్ కృష్ణసింగ్‌ను అదుపులోకి తీసుకుని తమదైన స్టైల్‌లో విచారణ చేపట్టారు. అతడిచ్చిన సమాచారం, సింగ్ లాప్‌ట్యాప్‌లోని వివరాల ఆధారంగా బుకీలను, పంటర్లను గుర్తించారు. ఇప్పటివరకు సుమారు 50 మందికి పైగా వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో వ్యాపారులతోపాటు అధికార పార్టీకి చెందిన నేతలు, వారి అనుచరులు కూడా ఉన్నారు. ఈ పరిణామాల క్రమంలో వారం రోజులగా జిల్లాలో బెట్టింగ్ వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది. పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో? ఎవరెవర్ని అదుపులోకి తీసుకుంటారో? బెట్టింగ్ ఎపిసోడ్‌కు ఎప్పుడు ముగింపు పలుకుతారో అనే అంశాలపై రకరకాలుగా చర్చలు సాగుతున్నాయి.

కుదిరితే ఒత్తిడి.. లేదంటే షో

తెలుగుదేశం పార్టీ నేతల్లో కొందరికి బుకీలతో ప్రత్యక్షంగా, మరికొంత మందికి పరోక్షంగా బలమైన బంధాలు ఉన్నాయి. కీలక బుకీలు అధికార పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ వారిపై చర్యలు వద్దని అధికార పార్టీలో నామినేట్ పదవిలో ఉన్న నేతలు మంత్రులు మొదలుకొని సీఎం పేషీ వరకు పోలీసులపై ఒత్తిడి పెంచారు. పోలీసులు మాత్రం వాటిని పట్టించుకోకుండా బెట్టింగ్ కేసులను పూర్తిస్థాయిలో విచారించే పనిలో నిమగ్నమైయ్యారు. ఒక దశలో ఎస్పీ రామకృష్ణ మంత్రి క్యాంపు కార్యాలయానికి వచ్చి వివిధ అంశాలతోపాటు బెట్టింగ్ కేసు విషయంలోనూ స్పష్టత ఇచ్చారు. దీంతో టీడీపీ నేతలు తాము చెప్పటం వల్లే ఎస్పీ చర్యలు తీసుకున్నారని ప్రచారం మెదలుపెట్టి దానిని తారస్థాయికి తీసుకువెళ్లారు. అయితే కీలక బుకీలుగా ఉన్న టీడీపీ నేతల్ని, అనుచరులను మాత్రం రహస్య ప్రదేశాల నుంచి బయటకు రానివ్వడం లేదు. ముఖ్యంగా నగరానికి చెందిన మాజీ కౌన్సిలర్ శరత్‌చంద్ర అలియాస్ చర, అతని కుమారుడు, నగర టీడీపీలో క్రియాశీలకంగా ఉండే ఒక ముఖ్య నేత అనుచరులు బ్రహ్మానాయుడు, బాలకిషోర్ నాయుడు, జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ అనుచరులు ఇద్దరు ఇంకా పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసుల వేట కొనసాగుతూనే ఉంది. గత నెలలో ఒంగోలుకు చెందిన కీలక క్రికెట్ బుకీ సుకుమార్‌ను 6వ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గుట్టుచప్పుడు కాకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపటం వెనుక ఎమ్మెల్సీ ఒలమైన ఒత్తిళ్లతో పాటు డబ్బు కీలకంగా నడిచింది. అతనికి అనుసంధానంగా ఉన్న కావలికి చెందిన గుర్రం వెంకటేశ్వర్లు, మలిశెట్టి సత్యనారాయణల కోసం ప్రస్తుతం అన్వేషణ సాగుతోంది.

వృద్ధురాలి సంచిలోని నగదు అపహరణ

ఇందుకూరుపేట:

చిల్లర కావాలని అడిగి వృద్ధురాలి సంచిలోని నగదును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకెళ్లిన ఘటన మండలంలోని కొత్తూరులో సోమవారం వేకువన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు...కొత్తూరుకు చెందిన ఎర్రపరెడ్డి శేషమ్మ కూరగాయల వ్యాపారం సాగిస్తూ జీవనం సాగిస్తుంది. రోజూలాగే వేకువన కూరగాయలను తీసుకుని నెల్లూరు వెళ్లేందుకు రోడ్డుపైకి వచ్చింది. బస్సు కోసం ఎదురు చూస్తుండగా ముగ్గురు వ్యక్తులు మోటార్‌సైకిల్‌పై వచ్చి చిల్లర కావాలని అడిగారు. దీంతో శేషమ్మ సంచి బయటకు తీసి ఇవ్వబోగా రూ.7,500 నగదును లాక్కుని ఉడాయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మధుసూదన్‌రావు తెలిపారు.

శివాలయంలో చోరీ

చిల్లకూరు: మండలంలోని బల్లవోలు శివాలయంలో ఆదివారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామ నడిబొడ్డులోని శివాలయంలో రోజూలాగే అర్చకుడు పూజలు ముగించుకుని తాళాలు వేసుకుని ఇంటికి వెళ్లాడు. సోమవారం ఉదయం వచ్చి చూడగా తలుపులు తెరచి ఉన్నాయి. లోనికి వెళ్లి చూడగా అమ్మవారి మెడలోని సవర బంగారు మంగళ సూత్రం కనిపించలేదు. దీంతో గ్రామస్తులకు సమాచారం అందించాడు. ఈ విషయంపై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

బైక్ దొంగలపై ఆరా

తడ: తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో హల్‌చల్ చేస్తున్న బైక్ దొంగల కోసం పోలీసులు గాలింపు వేగవంతం చేశారు. సీసీ పుటేజీల ఆధారంగా దొంగతనాలు ఒకరిద్దరు కాకుండా పలు బ్యాచ్‌లు చేస్తున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఇప్పటికే పోలీసుల అదుపులో ఉన్న ఇద్దరు దొంగలు విచారణలో సూళ్లూరుపేట, గూడూరు, నెల్లూరు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లుగా వెల్లడించినట్లు సమాచారం. తడలో బైక్‌లు దొంగిలించలేదని విచారణలో తెలుసుకున్నారు. దీంతో మరో మూడు బ్యాచ్‌లు తడ, సూళ్లూరుపేట ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరికి సంబంధించిన ముఖచిత్రాలు, ఇతర వివరాలను ఇప్పటికే పోలీసులు సేకరించారు. కిర్లంపూడి బందోబస్తుకు వెళ్లిన పోలీసు సిబ్బంది వచ్చిన తరువాత దర్యాప్తును వేగవంతం చేయనున్నట్లు తెలిసింది.

మహిళపై లైంగిక దాడి యత్నం

పొదలకూరు : మండలంలోని దేగపూడి గ్రామానికి చెందిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన సమీప బంధువు ఆదివారం రాత్రి లైంగిక దాడి యత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఎస్సై జగత్‌సింగ్ కథనం మేరకు..దేగపూడికి చెందిన ఓ మహిళ భర్త కూలీ పనుల నిమిత్తం బెంగుళూరుకు వెళ్లగా ఒంటరిగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి మహిళ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో వరుసకు బావ అయిన పులి భాస్కర్ రెడ్డి లైంగిక దాడికి యత్నించారు. బాధితురాలు కేకలు వేసి 100 నంబర్‌కు ఫోన్ చేయడంతో పోలీసులు వెళ్లి కాపాడారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటో బోల్తా

- ఒకరు మృతి..ఇద్దరికి తీవ్రగాయాలు



బోల్తాపడిన ఆటో

వరికుంటపాడు: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఆటో బోల్తాపడిన ఘటనలో దైవదర్శనానికి వెళ్తున్న వారిలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సమీపంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు..ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం చుంకిరెడ్డిపల్లికి చెందిన నీలం మాల్యాద్రి, ఎన్ కామేశ్వరరావు, నూతలపాటి గోవర్ధనమ్మ ఆటోలో కడప జిల్లా బ్రహ్మంగారిమఠం బయలుదేరారు. తిమ్మారెడ్డిపల్లి సమీపంలో ఆటోను వెనకగా గుర్తుతెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ఘటనలో గోవర్ధనమ్మ (40) అక్కడికక్కడే మృతి చెందింది. నీలం మాల్యాద్రికి కాలు విరగ్గా, కామేశ్వరరావుకు తలకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. మహిళ మృతదేహాన్ని నర్రవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. వరికుంటపాడు ఎస్సై ముత్యాలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్యకు పాల్పడిన ఈగా శీనయ్య

తోటపల్లిగూడూరు: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మల్లికార్జునపురంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..మల్లికార్జునపురం మిక్సెడ్ కాలనీకి చెందిన ఈగా శీనయ్య(32) పదేళ్లుగా ఇందుకూరుపేట మండలం గంగపట్నంలో నివాసం ఉంటున్నాడు. మూడ్రోజుల క్రితం స్వగ్రామంలో జరుగుతున్న ఉత్సవాలకు భార్యా బిడ్డలతో కలిసి వచ్చాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి శీనయ్య, భార్య శీనమ్మ మధ్యన స్వల్ప వివాదం చోటు చేసుకుంది. దీంతో శీనమ్మ పిల్లలను తీసుకుని తన స్వగ్రామం చంద్రశేఖరపురం వెళ్లిపోయింది. కలత చెందిన శీనయ్య అర్ధరాత్రి వేళ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని వేపచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం సమాచారం అందుకున్న కృష్ణపట్నం పోర్టు సీఐ శ్రీనివాసరావు, సర్పంచ్ తాళ్లూరు వెంకటరమణయ్య, వీఆర్వో ఖాదర్‌మస్తాన్ ఘటనా స్థలానికి చేరుకుని శీనయ్య ఆత్మహత్యపై వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

కాంగ్రెస్ నేతపై టీడీపీ నేత దాడి



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బారావు

చిల్లకూరు: పాత కక్షల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకుడిపై టీడీపీ నాయకుడు దాడి చేసి గాయపరిచిన ఘటన చిల్లకూరులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు..చిల్లకూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు నందవరం సుబ్బారావుకు టీడీపీ నాయకుడు కొండా రామచంద్రారెడ్డికి పాత కక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సుబ్బారావు తన తోటలోకి గడ్డి మోపును తీసుకొచ్చేందుకు వెళ్లగా, కాపు కాసి ఉన్న రామచంద్రారెడ్డి మరో వ్యక్తితో కలిసి బలమైన ఆయుధంతో తలపై దాడి చేశాడు. సుబ్బారావు గట్టిగా కేకలు వేయడంతో తోట కాపలాదారుడు రమణయ్య అక్కడకు చేరుకునే సరికే దాడికి పాల్పడిన వారు పరారయ్యారు. తలకు తీవ్రగాయమైన సుబ్బారావును కాపలాదారుడు గూడూరు ఏరియా ఆస్పత్రికి తరలించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లంచం కేసులో డిప్యూటీ డైరెక్టర్‌కు మూడేళ్ల జైలు

నెల్లూరు(లీగల్) : డెత్ బెనిఫిట్ మంజూరుకు లంచం తీసుకున్న కేసులో నేరం రుజువు కావడంతో చిత్తూరు జిల్లా ఏపీజీఎల్ఐలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసిన అనుమాల కుమారస్వామికి మూడేళ్ల జైలుతో పాటు రూ.10వేలు జరిమానా విధిస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షేక్ అబ్దుల్‌రఫీ సోమవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా కేవీపల్లి మండలం గరినిమిట్ట పీహెచ్‌సీలో వైద్యుడిగా పనిచేస్తున్న ఎల్ జయచంద్రయ్య 2010 ఆగస్టు 10న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మరణానంతరం ఆయనకు రావాల్సిన బెనిఫిట్స్ కోసం సోదరుడు ఎన్ వెంకటేష్ 2011 జనవరిలో రాష్ట్ర ప్రభుత్వ బీమా శాఖకు దరఖాస్తు చేశాడు. అనంతరం మే 4న చిత్తూరులోని బీమా కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ అనుమాల కుమారస్వామిని కలవగా, రికార్డులు సరిగా లేవని, సరిచేసి రావాల్సిన రూ.93వేలు అందజేసేందుకు రూ.10వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. చివరకు రూ.5వేలు ఇవ్వాలని తెలిపాడు. దీంతో మే 6 వెంకటేష్ తిరుపతి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మే 7న చిత్తూరులోని కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ సుబ్రహ్మణ్యం ద్వారా లంచం తీసుకుంటుండగా డిప్యూటీ డైరెక్టర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దర్యాప్తు అనంతరం కుమారస్వామి, సుబ్రహ్మణ్యంపై కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో మొదటి నిందితుడిపై నేరం రుజువు కావడంతో పై మేరకు శిక్ష, జరిమానా, రెండో నిందితుడిపై నేరం రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ తరపున ప్రత్యేక పీపీ వెంకటసుబ్బయ్య కేసు వాదించారు.

దొంగ అరెస్ట్

నెల్లూరు(వేదాయపాళెం) : వేర్వేరు దొంగతనం కేసుల్లో నిందితుడైన వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీకి చెందిన సూరిబాబును రూరల్ ఎస్సై రామ్మూర్తి సోమవారం అదుపులోకి తీసుకున్నారు. రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలోని నాలుగు చోరీ కేసుల్లో నిందితుడైన సూరిబాబును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. కోర్టు రిమాండ్ విధించగా నెల్లూరు కేంద్ర కారాగారానికి తరలించారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు

చిల్లకూరు: గుంటూరు జిల్లా నల్లచెరువులో శనివారం రాత్రి చోటు చేసుకున్న రౌడీషీటర్ కాట్రగుంట అంజి హత్య కేసుకు సంబంధించిన నిందితులను చిల్లకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లచెరువు ప్రాంతానికి చెందిన రౌడీషీటర్ కాట్రగుంట అంజి, మద్ది రమేష్‌బాబు, మలసాని మహేంద్ర, కేతారన్ వెంకట భరత్‌నాయక్ ఓ ముఠాగా ఏర్పడి పలు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడుతుండే వారు. ఇటీవల చోరీ చేసిన నగదు వాటాల విషయంలో మనస్పర్ధలు తలెత్తడంతో శనివారం రాత్రి అంజిని మిగిలిన ముగ్గురు హత్య గావించారు. అనంతరం చెన్నైకు కారులో పరారవుతుండగా సోమవారం వేకువన బూదనం టోల్‌ప్లాజా వద్ద చిల్లకూరు పోలీసులు ఆపారు. కారును తనిఖీ చేస్తున్న సమయంలో అందులోని నిందితులు అనుమానాస్పదంగా వ్యవహరించడంతో ఎస్సై అంకమ్మ అదుపులోకి తీసుకున్నారు. విచారణలో గుంటూరులో హత్య చేసి పరారవుతున్నట్లుగా తెలుసుకుని పట్టుకుని అక్కడి పోలీసులకు సమాచారం అందించారు.

50 బస్తాల తమిళనాడు రేషన్ బియ్యం పట్టివేత



తమిళనాడు రేషన్ బియ్యంతో పట్టుబడిన మినీలారీ

సూళ్లూరుపేట: తమిళనాడు నుంచి నాయుడుపేటకు మినీలారీలో తరలిస్తున్న 50 బస్తాల తమిళనాడు రేషన్ బియ్యాన్ని సూళ్లూరుపేట పోలీసులు సోమవారం వేకువన పట్టుకున్నారు. హైవేపై లోడు కలిగిన మినీలారీ వేగంగా వెళ్తుండడం గమనించిన రాత్రి విధుల్లో ఉన్న పోలీసులు అనుమానంతో మోటార్‌సైకిళ్లపై వెంబడించారు. దీంతో డ్రైవర్, క్లీనర్ కీర్తి ఎన్‌క్లేవ్ వద్ద వాహనాన్ని నిలిపి పరారయ్యారు. పోలీసులు పరిశీలించగా తమిళనాడు రేషన్ బియ్యం బస్తాలు కనిపించాయి. దీంతో స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి సివిల్ సప్లయిస్ అధికారులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల నిర్బంధంలో ముగ్గురు యువకులు

సూళ్లూరుపేట: క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడ్డారనే నెపంతో పట్టణానికి చెందిన ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని మూడు రోజులుగా నిర్బంధంలో ఉంచడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌బీ పోలీసుల సమాచారం మేరకు ముగ్గురు యువకులను సీఐ కిషోర్‌బాబు శనివారం ఉదయం అదుపులోకి తీసుకున్నారు. అప్పట్నుంచి తల్లిదండ్రులు కోరినా విడిచి పెట్టకుండా విచారణ పేరుతో స్టేషన్‌లో నిర్బంధించారు. నాలుగు రోజులుగా తమ పిల్లలను విచారణ పేరుతో స్టేషన్‌లోనే నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెట్టింగుల విషయంలో తమ పిల్లలకు ఎలాంటి ప్రమేయం లేకపోయినా అనవసరంగా వేధిస్తున్నారని ఆరోపించారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై సీఐ కిషోర్‌బాబును 'సాక్షి' వివరణ కోరగా యువకులు అదుపులో ఉన్న మాట వాస్తవమేనని, విచారణ కోసం అదుపులో తీసుకున్నామని తెలిపారు.

బాల్య వివాహం అడ్డగింత


మనుబోలు: మైనార్టీ తీరని కుమార్తెకు తల్లిదండ్రులు వివాహం చేసేందుకు ప్రయత్నించగా సోమవారం పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన కొమ్మలపూడిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు..దళితవాడకు చెందిన కొరివి కోటేశ్వరమ్మ తన 15 ఏళ్ల కుమార్తెకు వివాహం చేసేందుకు నిశ్చితార్థం చేస్తుండగా సమాచారం అందుకున్న ఏఎస్సై సుబ్బారావు, హెడ్‌కానిస్టేబుల్ శ్రీధర్, చైల్డ్ వెల్ఫేర్ అధికారులతో కలిసి అడ్డుకున్నారు. అనంతరం బాలికను చైల్డ్ వెల్ఫేర్ అధికారులు నెల్లూరులోని బాలికా సంరక్షణ నిలయానికి తరలించారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017
సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువిరోధాలు. శ్రమాధిక్యం. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలు గందరగోళంగా ఉంటాయి.

వృషభం: పలుకుబడి పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తు, వస్త్రలాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.



మిథునం: మిత్రులతో సఖ్యత. విందువినోదాలు. ఆలయాలు సందర్శిస్తారు. పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ పెరుగుతుంది. పనుల్లో ఆటంకాలు. అనుకోని ఖర్చులు. దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

సింహం: మిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. పనులు వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి లాభాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో పురోగతి.

తుల: రుణాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. బంధువర్గంతో విభేదాలు. ఆలోచనలు కలసిరావు. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి.

వృశ్చికం: కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వాహనసౌఖ్యం. ఉత్సాహంగా పనులు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: మిత్రులతో అకారణంగా విరోధాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

మకరం: పరిచయాలు పెరుగుతాయి. ఆశయాలు నెరవేరతాయి. ఆకస్మిక ధనలాభం. బంధువుల తోడ్పాటు లభిస్తుంది. పనులు సకాలంలో పూర్తి. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

కుంభం: ఉద్యోగయోగం. కీలక నిర్ణయాలు. వ్యవహారాలు సాఫీగా సాగుతాయి. దైవదర్శనాలు. రుణఒత్తిడులు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

మీనం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

– సింహంభట్ల సుబ్బారావు

ఒక్క క్లిక్‌తో బోలెడు పుస్తకాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : మన దేశంలోని వివిధ భాషల్లో అనేక విలువైన పుస్తకాలను డిజిటల్ రూపంలో మార్చి ఇంటర్నెట్ ద్వారా ఎప్పుడైనా చదివే/పొందే అవకాశం 'భారత డిజిటల్ లైబ్రరీ' ద్వారా కల్పించబడింది. కేంద్ర సాంకేతిక సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ శాఖ దేశంలో ఉన్న వివిధ గ్రంథాలయాలల్లో ఎంపికచేసిన విలువైన పుస్తకాలు స్కానింగ్ చేసి ఈ డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. ఆ వివరాలు మీ కోసం..

బ్రౌసింగ్ ఇలా..

ఏదైనా వెబ్ బ్రౌజర్‌లో DIGITAL LIBQAQY OF INDIA అని టైప్ చేసి వెబ్‌సైట్‌లోకి వెళ్తే తర్వాత డిజిటల్ లైబ్రరీ వెబ్ ముఖ చిత్రం కనబడుతుంది. అక్కడ లాంగ్వేజ్ ఆప్షన్‌లోకి వెళ్లి తెలుగు అని టైప్ చేసి మనకు కావల్సిన పుస్తకాన్ని పొందవచ్చు. తెలుగు భాషలో ఇప్పటి వరకు డిజిటల్ చేయబడిన పుస్తకాలు వరుస సంఖ్య, పుస్తకం పేరు, బార్‌కోడ్, రచయత పేరు, సంవత్సరం, భాష వర్గంగా కనిపిస్తాయి.

ఉదాహరణకు..

పంచతంత్రం, రచయత : విష్ణు శర్మ, సంవత్సరం: 1892 ఇలా ఈ– బుక్ రూపంలో కనిపిస్తాయి. పీడీఎఫ్ రూపంలో కనిపించే ఈ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసుకుని చదవొచ్చు. కాశీ మజిలా కథలు, వివిధ శాస్త్రాలు, ఉపనిషత్తులు, శ్రీమహాభాగవతం, నీతి ముక్తావలి, సూక్తి ముక్తావలి, వైజ్ఞానిక రచనల్లో గ్రహ ముఖములు, సంధ్యావందనం, సూర్యనమస్కారం, పంచలోహాలు, పూర్ణబోధన సిద్ధాంతం,భగవద్గీత, అంగ శృంగారం, శృంగార తిలకం వంటి పుస్తకాలు, వివిధ రచయతలు రాసిన రామాయణ, భారత, భాగవత ఘట్టాలకు సంబంధించిన అనేక విలువైన పుస్తకాలున్నాయి.

విలువైనవి..

విలువైన గ్రంథాలు జిల్లాకు ఒకటి, రెండు చోట్ల పాత లైబ్రరీల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. కొన్ని విలువైన పుస్తకాలు సరైన సంరక్షణ లేక కనుమరుగవుతున్నాయి. దీంతో భారత ప్రభుత్వం 2012లో ఓ ప్రాజెక్ట్‌గా చేపట్టి పురాతన ఆధ్యాత్మిక గ్రంథాలు, అనేక విలువైన పుస్తకాలు సంరక్షించేందుకు కంప్యూటరీకరించింది. ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు అనేక రాత ప్రతులు ఒకే చోట చేర్చి ఆన్‌లైన్ చేసి భారత డిజిటల్ లైబ్రరీలో పీడీఎఫ్ ఫార్మెంట్‌లో (ఈ– బుక్) రూపంలో పొందుపరిచారు.

తెలుగు సాహిత్యంలో 23,259 పుస్తకాలు..

తెలుగు సాహిత్యంకు చెందిన పలు పుస్తకాలు కేంద్ర, రాష్ట్ర గ్రంథాలయాల నుంచి సేకరించి ముఖ్యమైన, ఆదరణ పొందిన రాత ప్రతులను ఈ డిజిటల్ లైబ్రరీలో పొందు పరిచారు. తెలుగు సాహిత్యంలో ముద్రణ ప్రారంభమైన దశకంలో ప్రచురితమైన అనేక పుస్తకాలున్నాయి. ఇప్పటి వరకు 23,259 పుస్తకాలు 44.80 లక్షల పేజీలు డిజిటలైజ్ చేశారు. ఇంగ్లిష్‌తోపాటు మరో 54 భాషలకు చెందిన 3.5 లక్షల పుస్తకాలు ఈ లైబ్రరీలో ఉన్నాయి. ఇంగ్లిష్‌లో 2.87 లక్షల పుస్తకాలున్నాయి. ఈ లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలిస్తే తెలుగు సాహిత్యం ఎన్నో ప్రతిరూపాల్లో కనిపిస్తుంది. బుర్ర కథలు, హరి కథలు, యక్షగానం, నాటకం, ఏకాంకికలు, నవలలు, ద్విపదులు, కథలు, వ్యాసాలు లాంటి అనేక పుస్తకాలున్నాయి, సాహిత్య రూపాలతోపాటు అతిపురాతన పుస్తకాలు, విద్య, వైజ్ఞానిక సాంకేతిక, రాజకీయం వంటి విభిన్న అంశాలతో కూడిన పుస్తకాలు కూడిన ఎందరో ప్రముఖులు రాత ప్రతులు, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో భద్రపరిచిన అనేక విలువైన గ్రంథాలు అందుబాటులో ఉన్నాయి.

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం వేచి ఉండే భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 23 కంపార్టుమెంట్లు నిండిపోయాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

ఆర్జిత సేవల వివరాలు:

సహస్ర దీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,960
22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,738
వెండి కిలో రూ.39,700
వెండి గ్రాము రిటైల్ ధర రూ.41.60

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

రేపు జాబ్‌మేళా

నెల్లూరు(మినీబైపాస్) : ఈనెల 2వ తేదీన నెల్లూరులోని జిల్లా ఉపాధి కార్యాలయం కార్యాలయంలో రిలయన్స్ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ కంపెనీ వారు ఏఆర్‌డీఎం ఫుల్‌టైం, ట్రైనీ ఏఆర్‌డీఎం పార్ట్‌టైం ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని జిల్లా ఉపాధి అధికారి కె.శ్రీరాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫుల్‌టైం ఉద్యోగానికి డిగ్రీ, ఆపైన ఉన్నత చదువు, ట్రైనీ ఉద్యోగాలకు ఇంటర్మీడియట్ విద్యార్హత ఉండాలన్నారు. 25 ఏళ్ల వయస్సు పైబడిన మహిళలు, పురుషులు హాజరు కావొచ్చన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

కానిస్టేబుల్ అభ్యర్థులు పరేడ్ గ్రౌండ్‌కు రావాలి

నెల్లూరు సిటీ : పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు యూనిఫాం కొలతలు ఇచ్చేందుకు మంగళ, బుధవారాల్లో నెల్లూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌కు రావాలని ఎస్పీ రామకృష్ణ సోమవారం ప్రకటనలో తెలిపారు. 245 సివిల్, 39 ఏఆర్ ఎంపికైన అభ్యర్థుల యూనిఫాం కొలతలను తీసుకోనున్నారు.

రేపు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ రాక

నెల్లూరు రూరల్ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కారెం శివాజీ ఈనెల 2వ తేదీన జిల్లా పర్యటనకు వస్తున్నారని రాష్ట్ర దళితసేన జిల్లా ఉపాధ్యక్షుడు బిళ్ల మస్తానయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో బుధవారం ఉదయం 7.00 నుంచి.10 గంటలవరకు ఎస్సీ,ఎస్టీలు,ఉద్యోగుల సమస్యలపై అర్జీలు స్వీకరిస్తారన్నారు. మాధ్యాహ్నం ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం విజయవాడ వెళ్తారని పేర్కొన్నారు.

సోమశిలలో 7.149 టీఎంసీల నీరు

సోమశిల(ఆత్మకూరు) : సోమశిల జలాశయంలో సోమవారం సాయంత్రానికి 7.149 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం నుంచి నెల్లూరు నగరానికి 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 81.956 నీటి మీటర్లు మట్టం నమోదైంది. సగటున 89 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

కండలేరులో..

రాపూరు(వెంకటగిరి): కండలేరు జలాశయంలో సోమవారం నాటికి 4.150 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 160 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

నెల్లూరు వాతావరణం

గరిష్ఠం: 34.0°/ కనిష్ఠం: 26.0°

నేడు
చిరుజల్లులు కురిసే అవకావం. ఉదయం వేడిగా ఉండే అవకాశం. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
గరిష్ఠం: 35 సీ, కనిష్ఠం: 26 సీ.

బుధవారం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఉదయం, రాత్రి వేడిగా ఉండే అవకాశం.
గరిష్ఠం: 35 సీ, కనిష్ఠం: 25 సీ.

గురువారం
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
ఉదయం వేడిగా ఉంటుంది. మధ్యాహ్నం, రాత్రి వేడిగా ఉండే అవకాశం.
గరిష్ఠం: 37 సీ, కనిష్ఠం: 27 సీ

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 82
లేయర్	₹ 75
బ్రాయిలర్ చికెన్	₹142
స్కిన్‌లెస్ చికెన్	₹ 166
లేయర్ చికెన్	₹ 128

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	600	1400	300
గూడూరు	600–800	900–1400	300–600

వాతావరణం

రానున్న 24 గంటల్లో హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. పశ్చిమ రాజస్థాన్, కచ్, ఉత్తర కర్ణాటక మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
37.2°/26.0°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	31.0	27.8
కోల్‌కతా	34.2	27.2
బెంగళూరు	30.5	22.0
ముంబై	30.6	24.9
చెన్నై	35.8	27.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
గుంటూరు	37.2/26.0	ఏలూరు	34.6/25.2
కడప	37.2/25.0	రాజమండ్రి	34.6/25.2
ఒంగోలు	37.1/26.4	తాడేపల్లిగూడెం	34.6/25.2
ఖమ్మం	36.8/23.0	హైదరాబాద్	34.6/24.4
నల్లగొండ	36.4/27.0	రంగారెడ్డి	34.6/24.4
విజయవాడ	36.4/27.0	చిత్తూరు	34.6/24.1
అనంతపురం	36.0/25.2	తిరుపతి	34.6/24.1
కరీంనగర్	35.8/25.6	మహబూబ్‌నగర్	34.5/24.5
కాకినాడ	35.5/26.5	నెల్లూరు	34.0/26.0
కర్నూలు	35.1/25.7	ఆదిలాబాద్	33.8/23.0
శ్రీకాకుళం	35.1/25.5	నిజామాబాద్	33.5/24.9
విజయనగరం	35.1/25.5	మెదక్	33.5/22.6
వరంగల్	34.6/26.0	విశాఖపట్నం	33.0/25.2

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్‌స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.12.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పృథ్వీనారాయణ
ఉ.09.30 కె.డి. నం.1
మ.12.00 శ్రీరామచంద్రులు
మ.03.00 ఆయుధం
సా.06.00 ఘరానా మొగుడు
రా.09.00 ఆటోనగర్ సూర్య




స్టార్ గోల్డ్
ఉ.10.20 సనమ్ రే
మ.01.00 బాడీగార్డ్
మ.03.50 బడేమియా ఛోటేమియా
సా.06.55 మార్ మిటేంగే
రా.09.50 బజ్‌రంగీ భాయ్‌జాన్




హెచ్‌బీవో
మ.11.40 గ్రీస్
మ.01.39 కుంగ్‌ఫూ పాండా
మ.03.15 షావోలిన్ సాకర్
సా.05.00 జాస్ 2
రా.09.00 బ్యాట్‌మ్యాన్ వర్సస్ సూపర్‌మ్యాన్



స్టార్ మూవీస్
మ.01.06 ద లయన్ కింగ్
మ.02.53 ద ఇన్‌క్రెడిబుల్స్
రా.07.08 బాబిలోన్ ఎ.డి.
రా.09.00 బేబీస్ డేఔట్
రా.11.04 కమెండో



మా మూవీస్
ఉ.09.00 చంద్రలేఖ
మ.12.00 ధైర్యం
మ.03.00 కేరింత
సా.06.00 సూర్యవర్సస్ సూర్య
రా.09.00 143 ఐ మిస్ యు



జీ సినిమా
మ.12.10 హమారా దిల్ ఆప్‌కే పాస్ హై
మ.03.12 యమ్‌లోక్
సా.06.00 మైదాన్ ఇ జంగ్
రా.09.00 ఎన్‌కౌంటర్ శంకర్



సమస్యల పరిష్కారం కోసం..

104 ఆధ్వర్యంలో..



దీక్షలో 104 సిబ్బంది

నెల్లూరు(అర్బన్) : తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన బాట పడుతామని ఆంధ్రప్రదేశ్ 104 కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె.రవీష్ తెలిపారు. జీవో నంబర్ 151 ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరుతూ చంద్రన్న సంచార చికిత్స కాంట్రాక్టు ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారానికి రెండోరోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా రవీష్ మాట్లాడుతూ 104 సేవలకు ప్రభుత్వం చంద్రన్న సంచార చికిత్స కేంద్రాలుగా పేరు మార్చి నిర్వహణను పిరామిల్ కంపెనీ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించిందన్నారు. ఈ సంస్థ కార్మిక చట్టాలను అమలు చేయడంలేదన్నారు. పైగా ఈ సంస్థ అక్రమ బదిలీలు, తొలగింపులు, చార్జిషీట్లు, మోమోలు జారీ చేసి తమను ఇబ్బంది పెడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వమే చంద్రన్న సంచార చికిత్స వాహనాల నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం గౌరవాధ్యక్షుడు ఎన్.సతీష్, కోశాధికారి దస్తగిరి అహ్మద్, నాయకులు శ్రీను, రాఖీ, రత్నకుమారి, సుజాత, ప్రమీల, జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..



దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

నెల్లూరు(అర్బన్) : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టరేట్ వద్ద చేస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారానికి 12వ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందా పెంచలయ్య మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి తమకు దామాషా ప్రకారం రావాల్సిన రిజర్వేషన్లు వెంటనే ఇవ్వాలని కోరారు. చంద్రబాబు తమ వర్గానికి చెందిన వారి ఓట్లు వేయించుకుని ఎన్నికలు అయిపోగానే మాట మార్చడం సిగ్గు చేటన్నారు. మోసం చేసిన టీడీపీ ప్రభుత్వానికి త్వరలోనే తమ సామాజిక వర్గం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. సంఘం జిల్లా కార్యదర్శి బర్ర ప్రసాద్ మాదిగ, నగర అధ్యక్షుడు తాతపూడి శ్రీనివాసులు, నాయకులు మోళింగి సుధాకర్, రమేష్, వడ్లపల్లి మోహన్, గునుపాటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అన్యాయం చేస్తే సహించం

నెల్లూరు(మినీబైపాస్) : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు అన్యాయం చేస్తే సహించమని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఎన్.కృష్ణయ్యలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌జీఓ నాయకుడు అశోక్‌బాబు ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ప్రకటనలు చేయడం బాధాకరమన్నారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి

నెల్లూరు(దర్గామిట్ట) : జిల్లాలోని గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి చేస్తామని రిజిష్టర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ జిల్లా అధ్యక్షుడు, తెలుగునాడు కమ్యూనిటీ పారా మెడికల్ అసోషియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏవీ రమణయ్య తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. నాయకులు తిమ్మరాజు, సురేష్, ఎన్‌వీ రాఘవేంద్రరావు, డి.రత్నం తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్'కు చేయూతనిస్తాం



జేసీకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నెల్లూరు(అర్బన్) : మీజిల్స్, రూబెల్లా నివారణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎమ్మార్ వ్యాక్సిన్ క్షేత్రస్థాయిలో పిల్లలకు వేసేందుకు తమ వంతు సాయం చేస్తామని కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సిరాజ్ తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన కలెక్టరేట్‌లో జేసీ ఇంతియాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. టీకా వేయించేందుకు తమ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో టీకాలు వేసేందుకు గదులు, ఐస్, వసతులు కల్పిస్తామన్నారు. జేసీ స్పందిస్తూ గ్రామీణ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని డీఎంహెచ్‌ఓ డా.వరసుందరానికి చెప్పారు. డాక్టర్లు మల్లికార్జున, హరిప్రసాద్, గురవారెడ్డి, బాలకృష్ణ, ఆరిఫ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

7న వెంకయ్యకు సన్మానం



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్) : ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడికి ఈనెల 7న సన్మానం చేయనున్నట్లు పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్సీ మైదానంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యాసంస్థల అధినేతలు రత్నం, కృష్ణారెడ్డి, తుంగా శివప్రభాత్‌రెడ్డి, మైథిలీ మనోహర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రికి సన్మానం

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : పొలిటికల్ సైన్సు, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన విషయాలపై థీసెస్ సమర్పించి ఆంధ్రా యూనివర్సిటీ నుంచి సర్టిఫికెట్ అందుకున్న కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మిని ఆ పార్టీ నాయకులు సన్మానించారు. సోమవారం ఈ కార్యక్రమం అన్నమయ్య సర్కిల్‌లో ఉన్న కార్యాలయంలో జరిగింది. పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెంచలబాబుయాదవ్, నాయకులు పత్తి సీతారామబాబు, అనురాధారెడ్డి, సుమన్‌యాదవ్ పాల్గొన్నారు.

స్పాస్టిక్ సెంటర్‌కు స్లిమ్మర్ వితరణ



నెల్లూరు(బారకాసు) : నగరంలోని మద్రాసు స్టాండ్ సమీపంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాగుంట స్పాస్టిక్ సెంటర్‌కు మానసిక వికలాంగులకు ఏ-బీ స్లిమ్మర్‌ను సోమవారం వితరణ చేశారు. ఈసందర్భంగా సెంటర్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ వర్కర్ సామంతుల గోపాల్‌రెడ్డి మనవళ్లు అక్షయ్, అభయ్‌ల పుట్టినరోజు సందర్భంగా స్లిమ్మర్‌ను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో చిరంజీవి ఐ బ్యాంకు మోటివేటర్ వీవీ సుధీర్, సింధూర నర్సింగ్ హోమ్ డాక్టర్ గడి రామచంద్రారెడ్డి, సెంటర్ ప్రిన్సిపల్ గురునాథరావు, వైస్ ప్రిన్సిపల్ మాధురి, ఫిజియోథెరపిస్టులు రంగయ్య, వాసు, వాసవి పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరపాలి

నెల్లూరు(దర్గామిట్ట) : క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ విద్యార్థి సంఘ నాయకులపై సమగ్ర విచారణ జరిపాలని ప్రత్యేక హోదా విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి అంజయ్య కోరారు. ఈ మేరకు నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. నాయకులు సాయి,'సతీష్, శివకుమార్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో నారాయణ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

నెల్లూరు(టౌన్) : రాష్ట్ర కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్-2017లు నారాయణ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఏడు బంగారు, 5 వెండి పతకాలు సాధించినట్లు స్కూల్ డీన్ నరేంద్ర తెలిపారు. రామలింగాపురంలోని స్కూల్‌లో సోమవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతనెల 30న కావలిలోని డీబీఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో కరాటే పోటీలు జరిగాయని, ఇందులో కల్యాణ్‌బాబు, సాయిపృథ్వీ, కుషేంద్ర, నాగచరణ్, వర్షిత్‌రెడ్డి, షోయూబ్, రూపేష్‌లు బంగారు పతకాలు, సాయిరోహిత్, హర్షవర్ధన్, హిమేష్, యశ్వంత్‌సింగ్, మహేంద్రలు వెండి పతకాలు సాధించారన్నారు. ఏజీఎం రమణారెడ్డి, ప్రిన్సిపల్ దినేష్ పాల్గొన్నారు.

మరికొన్ని జోన్ వార్తలు 12లో

అవినీతి, అక్రమాలపై విచారణ జరపండి

-బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): జిల్లాలో ఎర్ర చందనం అక్రమ రవా ణా, క్రికెట్ బెట్టింగ్, పసుపు కుంభకోణం, ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు, ఎస్సీ కార్పొరేషన్ అవినీతిపై సమ గ్ర విచారణ చేపట్టాలని బీ జేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టట్ ఎదుట సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.కోట్లు సంపాదించాలనే కోరికతో కొంతమంది అక్రమ మార్గాలను ఎంచుకున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందకుండా అధికారులను తప్పుదోవ పట్టించి నిధులను అడ్డదారిన దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇ లాంటి వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎ స్పీ రామకృష్ణ అక్రమార్కులపై చేపడుతున్న చర్యలు అభినం దనీయమన్నా రు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్‌కు సురేష్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. పలువురు బీజేపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

పశుసంవర్ధక శాఖ ఇన్‌చార్జి జేడీగా ఠాగూర్

నెల్లూరు రూరల్ : జిల్లా పశుసంవర్ధక శాఖ ఇన్‌చార్జి జేడీగా ఒంగోలు జేడీ డాక్టర్ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జేడీగా ఉన్న శ్రీధర్‌కుమార్ పదవీ విరమణ చేసిన విషయం విదితమే. రవీంద్రనాథ్ ఠాగూర్ ఇన్‌చార్జి జేడీగా బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరించిన జేడీ రవీంద్రనాథ్ ఠాగూర్

వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి జేడీగా ఆనందకుమారి

నెల్లూరు రూరల్ : వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి సంయుక్త సంచాలకులుగా ఆత్మ పీడీ ఆనందకుమారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు జేడీగా పనిచేసిన హేమమహేశ్వరరావు పదవీ విరమణ చేసిన విషయం విదితమే. అనంతపురం భూసార పరీక్షల కేంద్రం ఉప సంచాలకులుగా ఉన్న చంద్రనాయక్‌కు పదోన్నతి కల్పిస్తూ నెల్లూరు జేడీగా ఉత్తర్వులు జారీ చేసింది. చంద్రనాయక్ బాధ్యతలు స్వీకరించకుండా సెలవు పై వెళ్లారు. దీంతో ఇన్‌చార్జి జేడీగా ఆనందకుమారి బాధ్యతలు స్వీకరించారు.



ఆనందకుమారి

రేపటి నుంచి రైతు సదస్సులు

నెల్లూరు రూరల్ : రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల రెండో తేదీ నుంచి రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు ఎఫ్‌టీసీ(ఫార్మర్స్ ట్రెయినింగ్ సెంటర్) ఉప సంచాలకులు శివన్నారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీన దొరవారిసత్రం, 3న టీపీ గూడూరు, 5న పెళ్లకూరు, 8న చిట్టమూరు, దుత్తలూరు, 10న ఆత్మకూరు, 17న బుచ్చిరెడ్డిపాళెం, జలదంకి, 18న నాయుడుపేట, 23 ఓజిలి, 24న నెల్లూరు, ఉదయగిరి, 29న వాకాడు, 30 ఇందుకూరుపేట మండలాల్లో సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సులను జయప్రదం చేయాలని ఆయన రైతులను కోరారు.

దయచూపండి మహాప్రభో

కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో బాధితుల ఆవేదన

‘మా సమస్యలు తీర్చాలని కోరుతూ ఇప్పటికే పలు దఫాలుగా తహసీల్దారు కార్యాలయం, కలెక్టరేట్ చుట్టూ తిరిగాం.. పరిష్కారం దొరకలేదు. ఈ దఫా అయినా మాపై దయచూపి సమస్యలు పరిష్కరించరించండి మహాప్రభో’ అంటూ గ్రెవెన్స్‌డేలో బాధితులు వేడుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా నలుమూలల నుంచి పలు సమస్యలతో బాధితులు తరలి వచ్చారు. జేసీ ఇంతియాజ్ అహ్మద్, డీఆర్వో వెంకటసుబ్బయ్య అర్జీలు స్వీకరించారు. -నెల్లూరు(అర్బన్)



బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ ఇంతియాజ్ అహ్మద్, డీఆర్వో వెంకటసుబ్బయ్య

పెండింగ్ జీతాలు ఇవ్వాలి



కార్వే సంస్థ ద్వారా ప్రభుత్వం తమను 2014లో పంచాయతీ కాంట్రాక్ట్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియమించింది. ప్రభుత్వం పదిన్నర నెలల తరువాత మమ్మల్ని తొలగించి గంటల లెక్కన పనిచేయాలని చెప్పింది. పైగా రెండున్నర నెలల జీతాన్ని 2015 నుంచి ఇప్పటి వరకు ఇవ్వలేదు. పెండింగ్ జీతాలు ఇప్పించాలి. పోషణ కష్టమైనందున మా పీఎఫ్ తీసుకునేందుకు అనుమతించాలి. **-పంచాయతీ కాంట్రాక్ట్ కంప్యూటర్ ఆపరేటర్లు**

శ్మశానికి ప్రహరీ నిర్మించాలి



మాకు కొండపైన శ్మశానం ఉంది. ఆ శ్మశానికి ప్రహరీ నిర్మించేందుకు నిధులు విడుదల చేయాలి. ఎవరైనా మరణిస్తే స మాధి గొయ్యి తవ్వేందుకు పది మంది మనుషులు ఉదయం నుంచి సాయంత్రం వరకు బండ రాళ్లను తొలగించాల్సిన పరిస్థితి. అందువల్ల పొక్లెయిన్‌తో బండలు తొలగించాలి. అలాగే శ్మశానికి పోయేందుకు రోడ్డు నిర్మించాలి. **-పెనుబల్లి వాసులు, బుచ్చిరెడ్డిపాళెం మండలం**

ట్రై సైకిల్ ఇప్పించి ఆదుకోవాలి



రెండు కాళ్లు లేనందున నేను నడవలేను. నాకు ఉన్న ట్రైసైకిల్ తుప్పు పట్టిపోయింది. కొనుక్కునే శక్తి లేదు. అందువల్ల అధికారులు ట్రై సైకిల్ ఇప్పించాలి. అలాగే బతికేందుకు రుణం మంజూరు చేస్తే అంగడి పెట్టుకుని జీవిస్తా. **-ఎస్‌డీ మస్తాన్, స్టాబీడీకాలనీ, కోవూరు మండలం**

పట్టాదారు పుస్తకాలు, టైటిల్ డీడ్‌లు ఇవ్వాలి



మా గ్రామంలో మైకా భూములు, దేవాలయం కొండ భూములు పోను 1,200 ఎకరాలు ఉన్నాయి. వీటిని దాదాపు 150 సంవత్సరాలకు పైగా తాత, ముత్తాతల నుంచి సాగు చేసుకుంటూ శిస్తులు చెల్లిస్తున్నాం. అయితే పట్టాదారు పాసుపుస్తకాలు లేవు. ఇప్పుడేమో అధికారులు ఇనాం భూములంటున్నారు. మాకు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్‌లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి **-కలిచేడు గ్రామస్తులు, సైదాపురం మండలం**

పేదల వాహనాలపై దాడులు ఆపాలి



పేదల వాహనాలపైనే అధికారులు దాడులు చేస్తున్నారు. పది రోజుల నుంచి ప్రతి కిలోమీటర్‌కు పోలీసులు, రవాణాధికారులు మాటు వేసి స్కూటర్లు, ఆటోలు సీజ్ చేస్తున్నారు. ఫైనాన్స్‌లో ఆటోలు తీసుకుని నడుపుకునే వారి కడుపు కొడుతున్నారు. ఇకనైనా దాడులు ఆపాలి. **-మల్లి, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు**

నేటి నుంచి స్థిరాస్తి విలువల పెంపు

-జిల్లా రిజిస్ట్రార్ అబ్రహం

నెల్లూరు(సెంట్రల్): జిల్లాలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థిరాస్తి విలువలను పెంచుతున్నట్లు జిల్లా రిజిస్ట్రార్ అబ్రహం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో క్రయ విక్రయాలు చేసుకునే వారు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. స్థిరాస్తి విలువ పెంపుతో అందుకు తగ్గట్లుగా రిజిస్ట్రేషన్, స్టాంపుడ్యూటీ ఫీజులు వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎవరికైనా ఎటువంటి అనుమానాలు ఉన్నా సమీపంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అధికారిని అడిగి విషయాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

నేటి నుంచి ఎమ్మార్ వ్యాక్సినేషన్

-వైద్యారోగ్యశాఖ ఆర్డీ డాక్టర్ షాలినీదేవి

నెల్లూరు(బారకాసు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మీజిల్స్, రుబెల్లా (ఎమ్మార్) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించనున్నట్లు వైద్యారోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు(ఆర్డీ) డాక్టర్ షాలినీదేవి తెలిపారు. స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సంబంధించి సర్వం సిద్ధం చేశామన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రకారంగా జిల్లాలో తొమ్మిద ?నెలల నుంచి 15 ఏళ్లలోపు వారు 7,23,000 మంది చిన్నారులు ఉండవచ్చని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. వీరందరికీ మంగళవారం నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకు నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 6,116 సెషన్స్ ఏర్పాటు చేశామన్నారు. మొదటి రెండు వారాలు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులందరికీ ఈ వ్యాక్సిన్ వేయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థీ ఆహారం తీసుకున్న తర్వాతే టీకా వేయించేలా చూడాలన్నారు. వ్యాక్సినేషన్ సమయంలో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యాక్సిన్ వేయించవద్దని సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ షాలినీదేవి

కేఎన్‌ఆర్ పాఠశాలలో కార్యక్రమం ప్రారంభం

మంగళవారం ఉదయం 9గంటలకు నగరంలోని భక్తవత్సల నగర్‌లోని కేఎన్‌ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మార్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని ఆర్డీ డాక్టర్ షాలినీదేవి తెలిపారు. సమావేశంలో డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, ఇన్‌చార్జి డెమో సుధామణి పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం రేపు

-7న ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యకు ఆత్మీయ సన్మానం

నెల్లూరు(బారకాసు): బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి పార్టీ అన్ని మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర పదాధికారులు, కార్యవర్గసభ్యులు, అన్ని మోర్చాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఇతర విభాగాల జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులందరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7వ తేదీన నగరంలోని వీఆర్సీ మైదానంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు ఆత్మీయ సత్కారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అభిమానులు, నాయకులు జిల్లా వాసులంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఏఈల బదిలీ

నెల్లూరు(పొగతోట):కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న ఏఈ మొహుద్దీన్‌ను గూడూరుకు బదిలీ చేశారు. గూడూరు మునిసిపాలిటీలో పని చేస్తున్న ఏఈ శ్రీధర్‌ను సూళ్లూరుపేటకు బదిలీ చేశారు.

ఏఎస్‌పేట దర్గాలో దొంగలు పడ్డారు



దర్గాలోని సమాధుల చుట్టూ ఏర్పాటు చేసిన రంగూన్ టేకు ప్రేములు(ఫైల్)



టేకు స్థానంలో కొత్తగా స్టీలు కమ్ములు ఏర్పాటు చేసిన దృశ్యం

- సమాధుల చుట్టూ ఉన్న టేకు పట్టీల తొలగింపు
- స్టీలుతో కమ్ములు ఏర్పాటు చేసి కలపను మాయం చేసిన వైనం
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని వక్ఫ్‌బోర్డు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న భక్తులు

ఆత్మకూరురూరల్: ఏఎస్‌పేట మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గాకు దేశ నలుమూలల నుంచి భక్తులు తరలివస్తుంటారు. శుక్రవారం రోజున దర్గాలో గడిపితే సర్వరోగాలు నయమవుతాయని భక్తుల నమ్మకం. భక్తుల మనోభావాలతో ముడిపడిన దర్గాలోని విలువైన వస్తువులు ఇటీవల మాయమతున్నాయి. దర్గాలోని సీసీ కెమెరాలను సైతం ధ్వంసం చేసి అక్రమాలకు పాల్పడుతున్నా వక్ఫ్‌బోర్డు పట్టించుకోకపోవడంపై భక్తుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

దర్గాలోని హజరత్ ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ సమాధుల చుట్టూ సుమారు 160 ఏళ్ల క్రితం రంగూన్ టేకుతో ప్రేములను ఏర్పాటు చేశారు. సమాధులను అందరూ చేతులతో తాకి అపవిత్ర కలిగించకుండా రక్షణగా ఈ టేకు ప్రేములను ఏర్పాటు చేశారు. భక్తులు పర్వదినాల్లో ప్రేములను పూలతో అలంకరించి కళ్లకు అద్దుకుంటుంటారు. భక్తుల మనోభావాలతో ముడిపడిన ఈ ప్రేములను ఆరు నెలల క్రితం తొలగించి స్టీలు కమ్ములను ఏర్పాటు చేశారు. పవిత్రమైన ఈ టేకు ప్రేములను తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని, వాటిని ఏమి చేశారని ఎవరైనా ప్రశ్నిస్తే సమాధానం చెప్పేవారే కరువయ్యారు. ఈ విషయమై కొందరు వక్ఫ్‌బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయినా వక్ఫ్‌బోర్డు ఉన్నతాధికారులు పట్టించుకోకపోడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దర్గాలో భద్రత కరువు

దర్గాలో భద్రత కరువైంది. నెల రోజుల క్రితం రెండు సీసీ కెమెరాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంలో దర్గా నిర్వహణ జిల్లా జడ్జి పర్యవేక్షణలో సాగేది. కోర్టు ఆదేశాలతో ఈ ఏడాది జనవరి నుంచి వక్ఫ్ బోర్డు పర్యవేక్షిస్తోంది. అప్పట్నుంచి వక్ఫ్‌బోర్డు అధికారులు దర్గాను నిర్వహిస్తున్న వారిపై వదిలేసి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిర్వాహకుల తీరుపై విమర్శలు వ్యక్తమవడంతో గత వారం దర్గాలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నా వక్ఫ్‌బోర్డు అనుమతి తీసుకోవాలని వక్ఫ్‌బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా హైదరాబాద్‌లో ఖాజా నాయబ్ రసూల్ దర్గాకు నమూనాగా మరో దర్గా నిర్వహిస్తున్నట్లు సమాచారం. దర్గాలోని టేకు పట్టీలను అక్కడకు తరలించి ఉంటారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై వక్ఫ్‌బోర్డు సీఈఓ అబ్దుల్ ఖదీర్‌ను 'సాక్షి' సంప్రదించగా దర్గా నిర్వాహకులపై స్థానికులు, భక్తుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. లిఖిత పూర్వకంగా ఎవరు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటామన్నారు. దర్గాలో పరిపాలనా సక్రమంగా లేదని ఫోన్ల ద్వారా కొందరు ఫిర్యాదు చేశారని, త్వరలో పరిశీలించి, ఎలాంటి పొరపాట్లు తన దృష్టికి వచ్చినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

న్యాయం చేయండి సారూ...

పోలీసు గ్రీవెన్స్‌లో ఎస్పీ రామకృష్ణకు బాధితుల వినతి



బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎస్పీ రామకృష్ణ

నెల్లూరు సిటీ: జిల్లా పో లీసు కార్యాలయంలో సో మవారం జరిగిన గ్రీవెన్స్‌డేకు జిల్లా నలుమాలల నుంచి బాధితులు హాజరయ్యారు. న్యాయం చే యాలని కో రుతూ ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణకు వినతిపత్రాలు అం దజేశారు. అడిషనల్ ఎస్పీ శరత్‌బాబు పాల్గొన్నారు.

ప్రాణరక్షణ కల్పించండి

గత నెల 27న మా తండ్రి వెంకట శివయ్యను చంపాలనే ఉద్దేశంతో బంధువులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అదృష్టవశాత్తు మా తండ్రి ప్రాణాలతో బయటపడ్డాడు. 28న ముత్తుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదు. ముద్దాయిలు ఊర్లో తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. మా తండ్రికి ప్రాణాలకు రక్షణ కల్పించండి **-వసుంధర, జంగాలకండ్రిగ, ముత్తుకూరు మండలం**

రౌడీ షీటర్ బారి నుంచి కాపాడండి

దొంగతనం కేసును వాపసు తీసుకోవాలని రౌడీషీటర్ ఎం మల్లికార్జున్ రావు జూలై 13న నా షాపులోకి వచ్చి బెదిరించాడు. దొంగతనానికి పాల్పడిన ఇద్దరిని పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినా విచారించకుండా పంపారు. రాజకీయ పలుకుబడి ఉన్న రౌడీషీటర్ ఇంటి వద్దే ఉన్న పట్టుకోవడంలేదు. రౌడీ షీటర్ బారినుంచి రక్షణ కల్పించండి

-తిక్కవరపు జనార్దన్, కోట

వైద్యుల నిర్లక్ష్యంతో గాల్లో కలిసిన ప్రాణం

- సన్మానాల్లో మునిగిన వైద్యులు
- అత్యవసర చికిత్సకు స్పందించని వైనం
- పరిస్థితి విషమించడంతో వ్యక్తి మృతి



సన్మాన కార్యక్రమంలో వైద్యులు



వైద్యులు రాకపోవడంతో రోధిస్తున్న మస్తానయ్య బంధువులు

కోట: వైద్యుల నిర్లక్ష్యంతో ఓ నిండు ప్రాణం గాల్లో కలిసింది. సన్మానాల్లో మునిగిపోయి అత్యవసర చికిత్సకు స్పందించకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తి మృత్యువాత పడ్డాడు. సాక్షాత్తు జిల్లా వైద్యాధికారి వరసుందరం సమక్షంలోనే ఈ ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం. వివరాలు..చిల్లకూరు మండలం కాకువారిపాళేనికి చెందిన తేరూరు మస్తానయ్య(39) కుటుంబ కలహాలతో సోమవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన కోట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆ సమయంలో ఆస్పత్రిలో సీహెచ్‌సీ వైద్యాధికారి సుందరరావు ఉద్యోగ విరమణ సన్మాన సభ జరుగుతోంది. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్‌ఓ సైతం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆస్పత్రిలో విధుల్లో ఐదు మంది వైద్యులు ఉన్నా సన్మాన హడావిడిలో పడి ఉదయం నుంచే రోగులను పట్టించుకోలేదు. పలువురు రోగులను మధ్యాహ్నం నుంచి రావాలని తిప్పిపంపినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మస్తానయ్యను అత్యవసర చికిత్సకు తీసుకురాగా ఓ వైద్యుడు ప్రథమ చికిత్స అందించి సన్మాన సభ కు వెళ్లిపోయాడు. ఆ తరువాత మళ్లీ పట్టించుకోలేదు. అప్పటికే ఆలస్యమవడంతో బాధితుడు అపస్మారక స్థితి కి చేరుకున్నాడు. తమ్ముడి ప్రాణాలు కాపాడాలని సోదరి రమణమ్మ సమావేశంలో ఉన్న వైద్యులను పిలిపిం చాలని నర్సులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయిం ది. విషయాన్ని గమనించిన 108 సిబ్బంది గూడూరుకు తరలించేందుకు ప్రయత్నించగా, మార్గం మధ్యలో మస్తానయ్య కన్నుమూశాడు. ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యంతో సరైన వైద్యం అందకపోవడంతోనే తన తమ్ముడు ప్రాణాలు కోల్పోయాడని మస్తానయ్య సోదరి వాపోయింది.





వైఎస్సార్ సీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సోదరుడు జగదీష్‌కుమార్‌రెడ్డి కుమార్తె స్పందన, దువ్వూరు సిద్దార్థ్‌ల వివాహం నెల్లూరులో ని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరిగింది. రెసెప్షన్ సోమవారం నిర్వహించారు. ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వెలగపల్లి వరప్రసాద్, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య, మేకపాటి గౌతంరెడ్డి, జెడ్పీచైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడి, మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పారిశ్రామికవేత్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, సినీ సంగీత దర్శకుడు కోటి దంపతులు, సింహపురి ఆస్పత్రి ఎండీ రవీంద్రరెడ్డి, తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. -నెల్లూరురూరల్

దళిత విద్యార్థిపై తెలుగు యువత నేత దాడి

కావలిరూరల్: దళిత విద్యార్థిపై తెలుగు యువత నేత దాడి చేసి గాయపరిచిన ఘటన దగదర్తిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు దేవరపల్లి ప్రవీణ్ కథనం మేరకు... దగదర్తి దళితవాడకు చెందిన ప్రవీణ్ తన స్నేహితులతో కలిసి ఆదివారం సాయంత్రం వెలుపోడు సెంటర్‌కు వచ్చి టిఫిన్ చేసి తిరిగి వెళ్తున్నాడు. ఈ సెంటర్ సమీపంలోనే తెలుగు యువత నేత నవీన్ ఆటో మొబైల్ షాపు నిర్వహిస్తున్నాడు. నవీన్ షాపు ఎదుట ప్రవీణ్ తన స్నేహితులతో సరదాగా నవ్వుకుంటూ వెళ్తుండగా, తనను చూసి నవ్వుకుంటున్నారని భావించిన నవీన్ వెనుకగా వచ్చి ప్రవీణ్‌పై దాడి చేశాడు. ప్రవీణ్ కింద పడిపోగా భయాందోళనకు గురైన స్నేహితులు పరుగులు తీశారు. ప్రవీణ్‌ను తిడుతూ దాడి చేయగా స్థానికులు కలుగజేసుకుని అడ్డుతీశారు. కావలి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రవీణ్ అకారణంగా నవీన్ తనపై దాడి చేసి గాయపరిచాడని దగదర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలోనూ దళితవాడ యువకుడిపై దాడికి పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. పోలీసులు తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

పన్నుల స్వాహా కేసులో బిల్ కలెక్టర్‌కు ఏడాది జైలు

నాయుడుపేటటౌన్: ఇంటి, కుళాయి పన్నులను స్వాహా చేసిన కేసులో నిందితుడైన పంచాయతీ బిల్ కలెక్టర్ తాతా చలయయ్యకు ఏడాది జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తూ నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జీవీఎల్ సరస్వతి సోమవారం తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు..సూళ్లూరుపేటకు చెందిన తాతా చలమయ్య నాయుడుపేట పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా పనిచేస్తూ పన్నులకు సంబంధించిన నగదు రూ.79,358 స్వాహా చేశాడు. ఈ విషయమై 2010 మార్చి 19న అప్పటి నాయుడుపేట పంచాయతీ కార్యదర్శి పీడీఎస్ శరత్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బిల్ కలెక్టర్‌పై చీటింగ్ కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో సోమవారం న్యాయమూర్తి పై విధంగా తీర్పు ఇచ్చారు.

మద్యం సేవించి ఆటో నడిపిన ఇద్దరికి జైలు

మద్యం సేవించి ఆటో నడిపిన కేసులో పట్టణానికి చెందిన ముత్యాలయ్య, షేక్ రఫికి నాయుడుపేట జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జీవీఎల్ సరస్వతి ఐదు రోజుల జైలు విధిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. ఇద్దరికి వేర్వేరుగా రూ.20వేలు, రూ.15వేలు వంతున జరిమానా విధించారు. అలాగే లైసెన్స్ లేకుండా ఆటో నడుపుతున్న కేసులో షేక్ హుస్సేన్‌కు ఐదు రోజులు జైలు, రూ.750 జరిమాన విధించినట్లు పోలీసులు తెలిపారు.

ఆ కుటుంబంపై విధి చిన్న చూపు చూసింది. ఆటో తోలుకుంటూ సంతోషంగా సాగిపోతున్న ఆ కుటుంబాన్ని క్యాన్సర్ భూతం విచలితం చేసింది. ఆ ఇంటి యజమానిని క్యాన్సర్ మంచానికి పరిమితం చేసింది. దొరికిన దగ్గరల్లా అప్పులు చేసి భర్త వైద్యానికి భార్య ఖర్చు పెట్టింది. ఇప్పుడు చేతిలో రూపాయ లేక.. ఆదుకునే వారు లేక పూటగడవని దుర్భ రాన్ని ఎదుర్కొంటుంది. బిడ్డలతో పాటు తానూ పస్తుంటున్న దయనీయ స్థితిలో ఆ ఇంటి ఇల్లాలు కొట్టుమిట్టాడుతోంది.

కన్నీళ్లు తాగుతూ..
క్షుద్బాధను దిగమింగుతూ..


లేవలేని స్థితిలో శల్యమవుతున్న శరీరంతో ఉన్న శ్రీనివాసులురెడ్డి

- క్యాన్సర్ వ్యాధితో భర్త మంచానికే పరిమితం
- చంటి బిడ్డకు పాలు పట్టలేని దయనీయ స్థితిలో తల్లి
- ఇద్దరు ఆడపిల్లలతో బతుకు పోరాటం

కోవూరు :

మానవత్వం ఉన్న వారి కోసం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ అభాగ్యుడి భార్య, బిడ్డలు ఎదురు చూస్తున్నారు. కోవూరు మండలం ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన నెల్లూరు శ్రీనివాసరెడ్డి భార్య పద్మజ, ఆరేళ్ల కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరెడ్డి ఆటోను ఫైనాన్స్‌లో తీసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంతలో భార్య మళ్లీ గర్భవతి అయింది. ఏడాది క్రితం శ్రీనివాసరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రికి వెళ్లగా పిడుగుపాటు లాంటి వార్త ఆ కుటుంబాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. శ్రీనివాసులరెడ్డికి క్యాన్సర్ సోకిందని, ఇప్పటికే ముదిరిపోవడంతో నయం చేసే వీల్లేదని, వైద్యం చేసినా ప్రయోజనం లేదని డాక్టర్లు నిర్ధారించారు. ఇంతలో భార్య పద్మజ మరో ఆడపిల్లకు జన్మనించింది. అనారోగ్యంతో మంచానికి పరిమితమైన శ్రీనివాసరెడ్డి ఆటో ఫైనాన్స్ కట్టకపోవడంతో ఫైనాన్స్ సంస్థ ఆటోను తీసుకెళ్లిపోయింది. వ్యాధి తీవ్రత పెరగడంతో కదలలేక మంచానికే పరిమితమయ్యాడు. దీంతో అతని భార్య పద్మజ అవకాశం ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర దాదాపు రూ.4 లక్షల వరకు అప్పులు చేసి భర్త శ్రీనివాసరెడ్డికి వైద్యం చేయించింది. అయినా అతని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. అప్పులు ఇచ్చే వారు సైతం కరువయ్యారు. కాలనీ వాసులు వీలైనంత సహాయం చేశారు. సమీపంలో ఉన్న ఓ ఆర్ఎంపీ కుమారి ప్రతి నిత్యం శ్రీనివాసరెడ్డికి వైద్య సేవలు అందిస్తోంది.

కుటుంబ పోషణ భారం

గతంలో మూడు పూటల తిండి తింటున్న శ్రీనివాసరెడ్డి కుటుంబం ప్రస్తుతం ఒక్క పూట భోజనానికి కూడా అల్లాడిపోతుంది. చేతిలో రూపాయ లేకపోవడంతో ఒక పూట వండితే.. మరో పూట ఆ కుటుంబం పస్తులు ఉంటుంది. పెద్ద కుమార్తె లోహితను సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పంపడంతో ఆ బిడ్డ పాఠశాలలోనే భోజనం చేసి ఇంటికి వస్తుంది. సాయంత్రం ఏదో ఉన్నంతలో టిఫిన్‌తో కడుపు నింపుకుంటుంది. పస్తులతో ఉంటున్న పద్మజ సైతం తన ఏడు నెలల చంటి బిడ్డ నమ్మతకు తల్లిపాలు పట్టలేకపోతోంది. దీంతో ఆ చిన్నారి పాల కోసం అలమటిస్తుంటే.. కనీసం పాలు కొని తాగించలేని దయనీయ స్థితిలో పద్మజ కుమిలిపోతుంది. గత కొద్ది రోజుల వరకు పద్మజకు అంగన్‌వాడీ కేంద్రం నుంచి బాలింత కింద కాస్త బియ్యం, పప్పులు ఇచ్చేవారు. ప్రస్తుతం అవి కూడా తగ్గించి నమ్మతకు పోషకాహారం అందిస్తామని చెప్పడంతో ఆ తల్లిబిడ్డల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రతి నిత్యం కన్నీళ్లు తాగుతూ.. క్షుద్బాధను దిగమింగుతూ బతుకు ఈడ్చుతోంది.


చంటి బిడ్డతో పద్మజ

అప్పుల బాధలు.. అద్దె వెతలు

శ్రీనివాసరెడ్డికి వైద్యం చేయించేందుకు చేసిన అప్పులు తీర్చాలని కొందరు ప్రతి నిత్యం ఇబ్బంది పెడుతుంటే.. ఉంటున్న రేకుల ఇంటికి అద్దె కూడా కట్టలేక పద్మజ మానసికంగానే కాదు.. మనోధైర్యం చాలక కుంగిపోతోంది.

దాతల కోసం ఎదురుచూపు

శ్రీనివాసరెడ్డి కుటుంబ దీన పరిస్థితిని తెలుసుకున్న ప్రతి ఒక్కరు తమకు చేతనైన సాయం చేయడం, కన్నీరు కార్చడమే తప్ప ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. మానవత్వంతో దాతలు ఎవరైనా స్పందిస్తే తన ఇద్దరు బిడ్డల ఆకలి తీరుతుందని పద్మజ కన్నీటి పర్యంతమైంది. తన కుటుంబాన్ని ఆదుకుంటారని మానవతా సాయం కోసం ఎదురు చూస్తోంది. ఎవరైనా దాతలు శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలనుకుంటే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, కోవూరు పద్మజ పేరుతో ఉన్న ఖాతా నంబరు 190 12070248 లో సహాయం చేయగలరని చేతులు జోడించి వేడుకుంది.

ఊరు ఒక్కటే.. పేర్లు రెండు!


పాతనాలపాడుగా రికార్డుల్లో నమోదు అయి ఉన్న కమ్మవారిపల్లి గ్రామం

- డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో వైచిత్రి
- కొత్త వారికి తికమకే

వెంకటగిరి :

ప్రతి గ్రామం పేరు వెనుక గతంలో ఏదో ఒక నేపథ్యం ఉండేది. కాలక్రమేణా వాడుకలో మరో పేరు ప్రాచుర్యంలోకి వచ్చేది. ఈ క్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలంలో ఎనిమిది గ్రామాలకు రెండు వంతున పేర్లు ఉన్నాయి. బాలాయపల్లి మండలంలో ఓ గ్రామానికి రెండు పేర్లు ఉన్నాయి. చిన్న పిల్లలకు అసలు పేరు, ముద్దు పేరు ఉన్నట్లే పలు గ్రామాలకు రెండేసి పేర్లు ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల్లో ఒక పేరుంటే వాడుకలో మాత్రం మరొక పేరు ఉంటుంది. గతంలో ఈ ప్రాంతం రాచరిక పరిపాలన కొనసాగడమే ఇందుకు కారణంగా నిలుస్తోంది. వాటి పేర్లు ఆ గ్రామాలకు వచ్చే కొత్తవారిని అయోమయ పరిస్థితిలో పడేస్తుంటే మరో వైపు ఆ గ్రామస్తులే కొన్ని సందర్భాల్లో వాటి పేర్లు మర్చిపోయి తికమక పడుతుండటం విశేషం.

రెండు పేర్లు ఉన్న గ్రామాలివే

- వెంకటగిరి రాజుల్లో ఒకరైన కుమార యాచమనాయుడు పేరుపై ఇక్కడ వీరకుమార యాచసముద్రం అనే గ్రామం ఏర్పడింది. రెవెన్యూ రికార్డుల్లో ఆ పేరు కొనసాగుతున్నా ఆ గ్రామానికి కొత్తపల్లి అనే పేరు వాడుకలోకి వచ్చింది.
- రెవెన్యూ రికార్డుల్లో యల్లావజ్జలపల్లిగా ఉన్న మరో గ్రామం రాజుల కాలంలో బ్రాహ్మణుల అగ్రహారం కావడంతో బ్రాహ్మణపల్లిగా వాడకలోకి ఉంది
- గతంలో చేనేత వస్త్రాల తయారయ్యే పాతనాలపాడు, కొత్తనాలపాడు గ్రామాలను ప్రస్తుతం కమ్మవారిపల్లి, రామరాజుపల్లిగా పిలుస్తున్నారు.
- భట్రాజులకు నెలవైన కోనేశ్వరభట్లపల్లి గ్రామం మోపూరు గ్రామానికి తూర్పు భాగంలో ఉండటంతో తూర్పుపల్లిగా పేరొచ్చింది.
- చెన్నసముద్రం ప్రాంతంలో ముస్లింలు ఎక్కువగా ఉండటంతో తురకపల్లిగా ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది.
- గతంలో గొల్లపల్లి, ఉప్పరపల్లిగా ఉన్న గ్రామాలను రెవెన్యూ రికార్డుల్లో ఉప్పరపల్లిని నడింపల్లిగానూ మరో గొల్లపల్లిని డి ఉప్పరపల్లిగానూ నమోదు చేశారు
- బాలాయపల్లి మండలం జయంపులో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌ను వెందోడుగా అంటారు. దీంతో ఆ గ్రామం రెవెన్యూ రికార్డుల్లో మాత్రం జయంపుగానే ఉన్నా.. రైల్వే రికార్డుల్లో మాత్రం వెందోడుగా ఉంటుంది.

ట్రా

- అలంకారప్రాయంగా సిగ్నలింగ్ వ్యవస్థ
- వాణిజ్య భవనాలకు పార్కింగ్ వసతి కరువు
- అయినా కార్పొరేషన్ అధికారుల అనుమతి
- కార్పొరేషన్, పోలీసుల మధ్య సమన్వయలోపం
- ఇష్టారాజ్యంగా రోడ్లపైనే వాహనాల పార్కింగ్
- సిటీ బస్సులు, ఆటోలతో పరేషాన్
- కట్టడి చేయలేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు
- నేడు ట్రాఫిక్ సలహా మండలి సమావేశం

నెల్లూరు సిటీ :

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం ప్రశ్నార్థకంగా మారింది. ఏళ్ల తరబడి ట్రాఫిక్ సమస్యతో నగరవాసులు విసుగెత్తిపోయారు. పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రకటిస్తున్నా.. ఆచరణలో మాత్రం చూపలేకపోతున్నారు. నగరంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నగరంలో ప్రధానంగా ఆటోలు, సిటీ సర్వీసుల దూకుడుతోనే ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. సిటీ బస్సులు, ఆటోలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ప్రయాణికులను ఎక్కించడం, దింపుతున్నారు. దీనికి తోడు మితిమీరిన వేగంతో జనాన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. నగర పాలక సంస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొరవడడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో నిత్యం వాహన చోదకులు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిగ్నల్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఒకటి, రెండు పోట్ల

నేడు ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమ

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య ప్రధానమైంది. ఈ
చర్యలు చేపట్టారు. అందులో భాగంగా గురువారం కస
వేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పోలీసు
పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొంటారు. స
తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని ఎస్పీ



ఆత్మకూరు బస్టాండు వద్ద

ఫికర్

సిగ్నల్ వ్యవస్థ ఉన్నా నిర్వహణ లోపం కారణంగా అవి కూడా పనిచేయడం లేదు. నగరంలో ఎక్కువగా ట్రాఫిక్ సమస్య ఉదయం 8.30 నుంచి 1 గంట వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల మధ్య ఉంటుంది.

ఐలండ్స్‌తో ఇక్కట్లు

నగరంలో ప్రధాన రోడ్ల మధ్యలో రాజకీయ నాయకులు, ప్రముఖుల విగ్రహాలు మొత్తం 15కు పైగా ఉన్నాయి. ఏసీసెంటర్, నర్తకీ సెంటర్, గాంధీబొమ్మ, వీఆర్సీ, మద్రాస్‌బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, కేవీఆర్ పెట్రోలు బంకు, హరనాథపురం మినీబైపాస్‌రోడ్డు, వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలు చుట్టూ ఐలండ్స్ విస్తీర్ణం అధికంగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని విగ్రహాల వద్ద ఐల్యాండ్‌లను కార్పొరేషన్ అధికారులు తొలగించారు. కొన్ని విగ్రహాల వద్ద మాత్రం ఐల్యాండ్‌లు తొలగించేందుకు అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు విగ్రహాలు చుట్టూ ఉన్న ఐలండ్‌లు అడ్డంకిగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

ఆటోలు, సిటీ బస్సుల ఇష్టారాజ్యం

ఆటో, సిటీ బస్సుల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా రోడ్డు పైనే వాహనాలను నిలుపుతున్నారు. ఈ కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతుందని గ్రహించకుండా ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు పోటీ పడుతుంటారు. ఎవరైనా వారిని ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యం చేస్తున్న ఘటనలు ఉన్నాయి. పోలీసులు కూడా మామూళ్లు తీసుకుంటూ మిన్నకుండిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. నెల్లూరు నగర పరిధిలో మొత్తం 26 వేలు ఆటోలు తిరుగుతుండటం గమనార్హం. పోలీసులు లెక్కల్లో మాత్రం 7 వేలు ఆటోలు మాత్రమే తిరుగుతున్నట్లు ఉంది.

పార్కింగ్ పరేషాన్

నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు తగిన విధంగా రహదారులు విస్తరించడం లేదు. భారీ షాపింగ్ మాల్స్, దుకాణాలు, హోటల్స్ భవనాల్లో సెల్లార్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సెల్లార్లులో వ్యాపార దుకాణాలు కొనసాగిస్తున్నారు. వాహనాలు పార్కింగ్ రోడ్లు పైనే చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి సెల్లార్‌ల్లో దుకాణాలు తొలగించి పార్కింగ్ వసతి కల్పిస్తే కొంత ట్రాఫిక్ ఇబ్బంది మెరుగుపడుతోంది.

సిబ్బంది కొరత

నెల్లూరు నగరంలో సౌత్, నార్త్ ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. సౌత్‌స్టేషన్ పరిధిలో డీఎస్పీ రామారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుంది. నార్త్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో జరుగుతుంది. వీరి పరిధిలో ఐదుగురు ఎస్సైలు ఉన్నారు. నార్త్ స్టేషన్ పరిధిలో 57 మంది కానిస్టేబుల్స్ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 29 మంది మాత్రమే ఉన్నారు. సౌత్‌స్టేషన్ పరిధిలో 60 మంది కానిస్టేబుల్స్ ఉండాల్సి ఉండగా 23 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సౌత్, నార్త్ పరిధిలో 16 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే సిబ్బంది కొరత ఒకటైతే.. వాహనాల తనిఖీ పేరుతో ట్రాఫిక్ సమస్యలను గాలికొదిలేస్తున్నారే విమర్శలు ఉన్నాయి. వాహన చోదకులకు జరిమానాలు విధించేందుకు చూపే శ్రద్ధ, ట్రాఫిక్‌పై లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

...ావేశం

...క్రమంలో ఎస్పీ రామకృష్ణ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ...త్తారిదేవి కళాక్షేత్రంలో ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమా... శాఖతో పాటు కార్పొరేషన్, రెవెన్యూ, ఆర్టీఓ, ఆర్టీసీ, ...్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని ... రామకృష్ణ ప్రకటించారు.



స్టోన్‌హౌస్‌పేట రోడ్డులో

సిటీ	: నెల్లూరు నగరం
కుటుంబాలు	: 1.30 లక్షలు
జనాభా	: 8 లక్షలు
రోడ్ల పొడవు	: 600 కి.మీ
ప్రధాన రోడ్ల పొడవు	: 45 కి.మీ
కార్లు	: 15 వేలు
బైక్‌లు	: 2.50 లక్షలు
ఆటోలు	: 26 వేలు

ట్రాఫిక్ సమస్య ఎక్కడ ఎలా ఉందంటే

ఆత్మకూరు బస్టాండ్..

నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద స్టొన్ హౌస్‌పేట నుంచి నగరంలోకి, నగరంలోని స్టొన్‌హౌస్‌పేటలోకి వెళ్లేందుకు మార్గం ఉండేది. దీంతో అప్పుడు ట్రాఫిక్ సమస్య అంతగా ఉండేది కాదు. ఎప్పటికప్పుడు వాహనాలు నిలుపదల లేకుండా వెళుతుండేవి. అయితే పోలీసులు పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బ్యారికేడ్లు వేసి పూల మార్కెట్ మీదుగా వాహనాలను మళ్లించారు. దీంతో రోడ్డు చిన్నది కావడంతో మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

పరిష్కారం ఇలా..

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బ్యారికేడ్లు తొలగించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఆటోలు రోడ్లుపై అడ్డదిడ్డంగా నిలుపుతుంటారు. ఇదే ట్రాఫిక్ ఇబ్బందికి ప్రధాన కారణం. ఆటోలు పార్కింగ్‌కు ప్రధాన కూడలి కాకుండా కొంచెం ముందు వైపు నిలుపుకునేందుకు అనుమతులు ఇస్తే ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఉండవు. టౌన్ బస్సులు సైతం పోటీ పడి డ్రైవర్లు రోడ్లు పైనే నిలుపుతుంటారు. వారికి కూడా మార్గదర్శకాలు ఇస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం సులువుగా ఉంటుంది.

స్టొన్‌హౌస్‌పేట..

నిత్యావసరాలు ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో స్టొన్‌హౌస్‌పేట ముఖ్యమైంది. ఇక్కడి నుంచి జిల్లా నలుమూలలకు నిత్యావసరాలు సరఫరా జరుగుతోంది. అయితే ఈ ప్రాంతంలో రాత్రి 10 నుంచి ఉదయం 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు లారీలకు అనుమతి ఉంటుంది. అయితే వ్యాపారులు పోలీసులకు మామూళ్లు భారీగా ముట్టచెప్పడంతో నిబంధనలు అతిక్రమించి భారీ వాహనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో స్టొన్‌హౌస్‌పేటలోని పప్పుల వీధిలో ట్రాఫిక్ నిత్యం ఉంటుంది.

ఇలా చేస్తే..

నిబంధనల ప్రకారం వాహనాలు అనుమతికి కేటాయించిన సమయంలోనే స్టొన్‌హౌస్‌పేటలోకి లారీ, భారీ వాహనాలు అనుమతించాలి. స్థానిక పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పప్పులవీధిలో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలి.

వీఆర్సీ సెంటర్...

వీఆర్సీ సెంటర్‌లో కళాశాలలు, కంప్యూటర్ కోర్సులకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్కువగా ఉంటాయి. నగరం నడిబొడ్డున ఉండే వీఆర్సీ సెంటర్‌లో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు జరుగుతుంటాయి. దీంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మద్రాసు బస్టాండ్ నుంచి వీఆర్సీ, వీఆర్సీ నుంచి మద్రాసు బస్టాండ్ వైపు ‘వన్‌వే’ ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఆటోలు, సిటీ బస్సులు ఇష్టారాజ్యంగా నిలపడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.

ఇలా చేస్తే..

ఆటోలు, బస్సులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుపై నిలబడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులు విధిగా విధులు నిర్వహించే విధంగా చూడాలి. రాస్తారోకోలు, ధర్నాలు జరిగే సమయంలో పోలీసులు వాహనాలు దారి మళ్లించడంలో చొరవ చూపాలి.

మద్రాసు బస్టాండ్...

ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ ఉంది. ఇక్కడ ఎక్కువగా ఉదయం సమయంలో ట్రాఫిక్ ఉంటుంది. సమీపంలో హోటల్స్ ఉం డటంతో కార్లు, బైక్‌లు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుంటారు. దీంతో రోడ్లు వెడల్పు తక్కువై వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది.

ఇలా చేస్తే..

మద్రాసు బస్టాండ్ వద్ద హోటల్స్ ఉండటంతో ఎక్కువగా మధ్యాహ్నం, సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య ఉంటుది. ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ సిబ్బందిని విధులు నిర్వహిస్తే సమస్యను పరిష్కరించవచ్చు. రోడ్లపై కార్లు పార్కింగ్ చేయనీయకుండా చర్యలు తీసుకోవాలి.

చిన్నబజారు..

చిన్నబజారులో బంగారు, వస్త్ర దుకాణాలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ వీధులు చిన్నవిగా ఉంటాయి. గతంలో చిన్నబజారు రోడ్డు వన్‌వేగా ఉంది. ప్రస్తుతం పోలీసులు విధులు నిర్వహణ లోపం కారణంగా వాహనాల రాకపోకలు ఇష్టారాజ్యంగా జరుగుతుంది. దీంతో చిన్నకారు,ఆటోలు ఎదురెదురుగావచ్చినా వాహనాలు రాకపోకలకు అంతరాయడం ఏర్పడుతుంది. దీంతో అర కిలోమీటరు పొడవునా వాహనాలు నిలిచిపోతున్నాయి. ట్రాఫిక్ తొలగేందుకు గంటల వ్యవధి పడుతుంది.

ఇలా చేస్తే..

చిన్నబజారులో నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఒకటో నగర పోలీస్‌స్టేషన్ నుంచి ములుమూడి బస్టాండ్ వరకు వన్‌వే ఏర్పాటు చేయాలి. ఇద్దరు లేక ముగ్గురు ట్రాఫిక్ సిబ్బందిని పెట్టాలి.





మద్రాసు బస్టాండు కూడలి వద్ద

ట్రంకురోడ్డు...

నెల్లూరులో ప్రధాన షాపింగ్ మాల్స్, దుకాణాలు ఉండే ప్రాంతం ట్రంకురోడ్డు. ఇక్కడకు జిల్లా నలుమూలల నుంచి దుస్తులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. దీంతో కార్లు, బైక్‌లు దుకాణాలు ముందు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుంటారు. పలు దుకాణాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లు పైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గాంధీబొమ్మ సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నెల్స్‌ను నిర్వహణ లేదు.

ఇలా చేస్తే..

ట్రంకురోడ్డులోని భారీ షాపింగ్ మాల్స్, దుకాణ యజమానులకు సూచనలు ఇవ్వాలి. రోడ్లపై వాహనాలు నిలపకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలి. వాహనాలు నిలిపితే యజమానులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించాలి. దీంతో కొంత మేర ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోతుంది. కార్పొరేషన్ అధికారులు కూడా రోడ్లు వెడల్పుకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

పంట మార్పిడితో చీడపీడలకు చెక్



జేడీఏ హేమమహేశ్వరరావు

నెల్లూరు రూరల్ : పొలం లో ఒకే పంటను ఏళ్ల తరబడి పండిస్తే సమస్యలు ఎదురవుతాయి. చీడ పీడల తాకిడి ఎక్కువవుతుంది. ఈ సమస్యకు ఏకైక పరిష్కారం పంట మార్పిడే. పంటమార్పిడి పద్ధతి వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.హేమమహేశ్వరరావు (8886614211) తెలిపారు.





భిన్నమైన పంటలు ఎంపిక

అంతకుముందు వేసిన పంటల వేరు వ్యవస్థలు నేలలోని పొరల నుంచి పోషకాలను ఎక్కువగా గ్రహిస్తుంటాయి. కాబట్టి పోషకాలను ఎక్కువగా గ్రహించే నువ్వులు, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న వంటి పంటలకు బదులు భూమికి పోషకాలను సమకూర్చే అపరాల పంటలతో మార్పిడి చేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. అపరాల పంటలు కరువు పరిస్థితుల్ని కూడా తట్టుకుంటాయి. ఆకులను రాల్చి భూమికి సేంద్రియ పదార్థాన్ని అందిస్తాయి. వీటి వేర్ల మీద ఉండే బుడెపెలు వాతావరణంలోని నత్రజనిని గ్రహిస్తాయి. సూక్ష్మజీవుల చర్య జరగటంతో ఎంజైముల ఉత్పత్తి పెరుగుతుంది. నల్లరేగడి నేలల్లో సోయా చిక్కుడు వేసుకుంటే కోత సమయానికి ఆకులు పూర్తిగా రాలుతాయి. తద్వారా ఎకరానికి ఒకటి నుంచి రెండు టన్నుల సేంద్రియ పదార్థం లభిస్తుంది.

నేల స్వభావాన్ని బట్టి

ఖరీఫ్‌లో వేరుశనగ వేసే ముందు రబీలో మరో పంట వేసుకోవాలి. నేల స్వభావాన్ని బట్టి మొక్కజొన్న, చేమ, ఇతర పంటలు వేసుకుంటే పైరుకు కొంత నత్రజని ఎరువు లభిస్తుంది. తద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవచ్చు. కంది, శనగ పైర్లను వరుసగా వేస్తే కాయతొలుచు పురుగుల తాకిడి అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పురుగులు తక్కువగా ఆశించే జొన్న, సోయా చిక్కుడు, నువ్వులు, మినుము, ఉలవ, మెట్ట వరి వంటి పంటలతో మార్పిడి చేసుకోవాలి. వరితో పంట మార్పిడి చేసుకుంటే వేరుశనగ పైరుకు నులిపురుగుల బెడద తగ్గుతుంది. వరుసగా పొద్దుతిరుగుడు పంటను సాగు చేసేవారు కొర్ర, జొన్న, సజ్జ వంటి చిరుధాన్యపు పంటలు లేదా కంది, శనగ, మినుము వంటి అపరాల పైర్లు లేదా వేరుశనగతో పంట మార్పిడి చేసుకోవచ్చు. వంగ తోట వేసిన రైతులు కాలీఫ్లవర్‌తో పంట మార్పిడి చేసుకుంటే వంగకు ఎండు తెగులు సోకదు. టమోటాను ఆవాలు, బంతి, ధాన్యపు పంటలతో మార్పిడి చేస్తే నులిపురుగుల ఉద్ధృతి తగ్గుతుంది.

కూరగాయల సాగుతో పంట మార్పిడి

అనప, దోస, కాకర, గుమ్మడి, పొట్ల, బీర, బూడిద గుమ్మడి, దొండ వంటి తీగజాతి కూరగాయల పంటలను వరిపైరుతో పంట మార్పిడి చేసుకోవాలి. ఉల్లి సాగు చేసేవారు ధాన్యపు పంటలతో పంట మార్పిడి చేయాలి. ఒక సారి పసుపు వేసిన భూమిలో రెండేళ్లపాటు పసుపు సాగు చేయకూడదు. ఒక వేళ సాగు చేస్తే దిగుబడులు తగ్గుతాయి. చీడ, పీడల బెడద పెరుగుతుంది. పసుపును వరి, చెరకు, అరటి, తమలపాకు, కూరగాయల పంటలతో మార్పిడి చేసుకోవాలి.

ఇలా చేయకూడదు..

పంట మార్పిడి చేసేటప్పుడు అనుకూలమైన పంటనే ఎంచుకోవాలి. లేకుంటే చీడపీడల ఉద్ధృతి ఎక్కువ అవుతుంది. ఆకుముడత పురుగులు ఆశించే ప్రాంతాల్లో వేరుశనగ, సోయా చిక్కుడు వేయకూడదు.

మూత పడిన ప్లాంట్లకు మోక్షమెప్పుడో

- వర్మీ కంపోస్ట్, నర్సరీ ప్లాంట్లపై నిర్లక్ష్యం
- పట్టించుకోని మహిళా ఆర్థిక సహకార సంస్థ



నెల్లూరు(వేదాయపాళెం): మహిళా ఆర్థిక స్వావలంభన దిశగా ప్రణాళికలు రూపొందించి సత్ఫలితాలు సాధించాల్సిన రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఆ సంస్థకు ఆదాయ వనరులు తగ్గుముఖం పడుతున్నాయి. నెల్లూరులోని గాంధీనగర్‌లో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో పదేళ్ల క్రితం రాష్ట్ర ఉద్యాన మిషన్ పేరిట వర్మీ కంపోస్టు(వానపాముల తయారీ) ప్లాంట్, నర్సరీ ప్లాంట్‌లను ప్రారంభించారు. వర్మీ కంపోస్ట్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తైన ఎరువుకు బహిరంగ మార్కెట్‌లో ఎంతో గిరాకీ ఉండేది. ఎగుమతులు కూడా ఎప్పటికప్పుడు జరుగుతుండేవి. అలాగే నర్సరీ ప్లాంట్‌లో మొక్కల పెంపకం చేపట్టి, ఎర్ర చందనం మొక్కలను తెప్పించి సంరక్షించారు. అయితే తగిన జాగ్రత్తలు వహించకపోవటంతో ఎర్రచందనం మొక్కలు నాటేందుకు అనుకూల పరిస్థితులు కరువయ్యాయి. మొక్కలు పూర్తిగా ఎండిపోవటంతో నర్సరీలో నష్టాలు ఎక్కువయ్యాయి. నర్సరీ మొక్కల పెంపకంలో అనుభవం కలిగిన సిబ్బందిని నియమించకపోవటంతో ఈ పరిస్థితి కలిగినట్లు సమాచారం. కాగా నర్సరీ, వర్మీ కంపోస్టు ప్లాంట్ నిర్వహణ పట్ల అప్పటి కేంద్రం జిల్లా మేనేజర్ నిర్లక్ష్యం వహించటంతో ఈ రెండు ప్లాంట్‌లు మూతపడ్డాయి. ఫలితంగా ప్లాంట్లలో పని చేస్తున్న వారికి కూడా జీవనోపాధి కరువైంది. వర్మీ కంపోస్ట్ ప్లాంట్‌కు రూ.లక్ష బిల్లులు కేంద్రానికి సంబంధించిన వ్యక్తుల నుంచి అందాల్సి ఉంది. ఇటీవల ఈ కేంద్రంలో వనం–మనం కార్యక్రమం చేపట్టినప్పుడు వర్మీ కంపోస్ట్ ప్లాంట్ శిథిలాలను జేసీబీ వాహనంతో తొలగించే యత్నం చేశారు. అయితే బిల్లులు అందాల్సి ఉందని సంబంధిత అధికారి ఒకరు చెప్పటంతో ఆ యత్నాన్ని మానుకున్నారు. కాగా ప్రస్తుతం ఈ రెండు ప్లాంట్లు ఉనికిని కోల్పోయాయి. వర్మీ కంపోస్ట్ షెడ్‌లో ఇనుప కమ్ములు, నర్సరీ ప్లాంట్‌లో ఇనుప పరాడ్‌లు వలయం దర్శనమిస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అందించే ఈ ప్లాంట్ల నిర్వహణకు ప్రస్తుతం గ్రహణం పట్టింది. ఈ ప్రాంగణంలో అభివృద్ధి పనులకు నేరుగా మహిళా ఆర్థిక సహకార సంస్థ నుంచి నిధులు విడుదల కావు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే శిక్షణ కార్యక్రమాల ద్వారా వచ్చే నిధులతో జిల్లా మేనేజర్ ఈ కేంద్రాన్ని నడపాల్సి ఉంది. ఈ పరిస్థితుల్లో ఈ ప్లాంట్ల పునరుద్ధరణకు అధికారులు సాహసించలేకున్నారు.

బాధ్యతలు చేపట్టే నాటికే మూతపడి ఉన్నాయి



నేను మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టే నాటికే వర్మీ కంపోస్ట్, నర్సరీ ప్లాంట్‌లు మూతపడి ఉన్నాయి. వాటిని పునరుద్ధరిస్తారో లేదో తెలియదు. అప్పట్లో మూతపడటానికి కారణాలు కూడా సరిగా తెలియదు. మహిళా ఆర్థిక సహకార సంస్థ నిర్ణయం మేరకు అంతా ఆధారపడి ఉంది.

– విజయకుమారి, దుర్గాబాయి మహిళా శిశు వికాసకేంద్రం జిల్లా మేనేజర్

కరుణించండి.. కలెక్టర్‌గారూ

- భూ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు



అర్జీలను పరిశీలిస్తున్న ముత్యాలరాజు

నాయుడుపేట: నాయుడుపేట ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్‌డే జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, తడ, సూళ్లూరుపేట, ఓజిలి మండలాలకు చెందిన పలువురు రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ప్రధానంగా భూసమస్యలపైనే ఎక్కువ అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా నాయుడుపేట పట్టణంలో మద్యం దుకాణం ఏర్పాటుపై ఆ ప్రాంత ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణ నడిబొడ్డులో నిత్యం జన సంచారం ఉండే ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటుకు కొంతమంది నాయకులు పూనుకోవడం మంచి సాంప్రదాయం కాదన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ షేక్ రఫీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అలాగే పెళ్లకూరు మండలం చెన్నప్పనాయుడుపేటలో కొందరు భూస్వాములు పేదల భూములకు పట్టాలు పొందారని, వాటిని రద్దు చేసి పేదలకు పంపిణీ చేయాలని ఆ గ్రామ దళితులు కోరారు. అదేవిధంగా సూళ్లూరుపేట, నాయుడుపేటలకు చెందిన కొందరు ఎద్దుల బండ్ల యజమానులు తాము ఇసుక తోలుకుని జీవిస్తున్నామని, అయితే ఇసుకను తరలించకుండా పోలీసులు అడ్డుపడుతున్నారని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా చెంగాళమ్మ ఆలయంలో ఈ నెల 11 నుంచి జరుగనున్న పుష్పయాగం పోస్టర్‌ను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు.

నేలకొరిగిన వరిపైరు



జీలపాటూరులో నేలకొరిగిన పైరు

పెళ్లకూరు(సూళ్లూరుపేట): మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం రాత్రి కురిసిన గాలులతో కూడిన వర్షానికి వరిపైరు నేలకొరిగాయి. జీలపాటూరు, చిల్లకూరు, నెలబల్లి, చావలి, కలవకూరు గ్రామాల్లో వరిపైర్లు కోతదశకు చేరుకున్నాయి. ఈ ఏడాది సాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు చివరితడి కోసం ఎంతో శ్రమపడి వరిని సాగు చేశారు. అయితే పంట చేతికందుతుందనుకున్న తరుణంలో వర్షం వల్ల పైర్లు నేలకొరిగాయి. దాదాపు 20 శాతం ధాన్యం పొలాల్లోనే రాలిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంట నష్టాన్ని గుర్తించి పరిహారం చెల్లించాలని వారు కోరుతున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

- జేడీఏ హేమమహేశ్వరరావు



సిబ్బందికి సర్టిఫికెట్లను అందజేస్తున్న జేడీఏ

నెల్లూరు రూరల్: జిల్లాలో జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయాన్ని చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు కె.హేమమహేశ్వరరావు ఆ శాఖ అధికారులు, సిబ్బందికి సూచించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశంలో ప్రకృతి వ్యవసాయంపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అందుకోసమే జీరో బడ్జెట్ ప్రకృతి వ్యవసాయాన్ని సిఫారసు చేస్తున్నామని తెలిపారు. ఈ పద్ధతిలో ఖర్చులు తగ్గడంతో పాటు, ఉత్పత్తులు ఆరోగ్యకరంగా ఉంటాయన్నారు. ప్రకృతి వ్యవసాయంలో జిల్లాకు మంచి గుర్తింపు వచ్చిందని పేర్కొన్నారు. కొందరు సీఆర్పీ, సీపీ, ఎంపీఈఓలు వారికి పీడీ అకౌంట్, ట్రెజరీ ద్వారా ఇస్తున్న వేతనాలు ఆలస్యమవుతున్నట్లు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారికి సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకున్నామని, ఇప్పుడు బ్యాంకు చెక్‌ల ద్వారా చెల్లిస్తున్నామని వెల్లడించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో ప్రగతి సాధించిన సిబ్బందికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆత్మ పీడీ ఆనంద కుమారి, డీపీడీ పద్మలత, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రవిచంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ల నియామకాలకు సన్నాహాలు

- సీనియర్ అంగన్‌వాడీ కార్యకర్తలకు అవకాశం

నెల్లూరు(వేదాయపాళెం): జిల్లాలో మహిళాశిశు సంక్షేమ శాఖలో ఎంతోకాలంగా ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ పోస్టులను తాత్కాలిక పద్ధతిన ఆయా సెక్టార్లలోని సీనియారిటీ కలిగిన అంగన్‌వాడీ కార్యకర్తలను నియమించేందుకు ఐసీడీఎస్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తల్లో ఆశలు చిగురిస్తున్నాయి. కాగా గతంలో జరిగిన కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ల భర్తీలో ఐసీడీఎస్ శాఖలో భారీగా అక్రమాలు చోటు చేసుకోవడంతో అర్హులకు అవకాశాలు దక్కలేదు. ఈ నేపథ్యంలో జిల్లాలోని 17 ప్రాజెక్ట్‌లలో 51 సూపర్‌వైజర్ పోస్టుల ఖాళీలకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూలు జరుగనున్నాయి. ఇందుకోసం ఆయా ప్రాజెక్ట్‌లలో డిగ్రీ పూర్తి చేసి, కనీసం పదేళ్ల సీనియారిటీ ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల వివరాలను సీడీపీఓలు సేకరించారు. ఈ క్రమంలో జిల్లాలో 350 మంది అర్హులను గుర్తించారు. కాగా సీనియారిటీ ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేయనుండడంతో ఈ నియామకాలకు పోటీ పెరిగింది. ఎంపిక కమిటీకి చైర్మన్‌గా జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు వ్యవహరిస్తారు. జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి వరసుందరం, ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ ప్రశాంతి కీలక బాధ్యత పోషిస్తారు. దాదాపుగా ఆయా ప్రాజెక్ట్‌ల సీడీపీఓలు, అభ్యర్థుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు.

అరకొర వేతనమే

ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్లుగా ఎంపికైన అంగన్‌వాడీ కార్యకర్తలకు వారికి వచ్చే రూ.7 వేలతో పాటు అదనంగా రూ.2,500 మాత్రమే ఇస్తారు. వారంలో కొద్ది రోజులు అంగన్‌వాడీ కేంద్రాల్లో కార్యకర్తలుగా విధులు, మరికొద్ది రోజులు అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. అయితే కొందరు అంగన్‌వాడీ కార్యకర్తలు కనీసం ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్‌గా బాధ్యతలు చేపడితే ఆ తదుపరి జరిగే కాంట్రాక్ట్ సూపర్‌వైజర్ల భర్తీ సమయంలో తమకు ప్రాధాన్యత ఇస్తారని భావిస్తున్నారు. కానీ ఆర్థికంగా స్థిరపడిన అంగన్‌వాడీ కార్యకర్తలు మాత్రం పనిభారానికి అంతగా ఇష్టపడడంలేదు. తక్కువ వేతనంతో రెండు బాధ్యతలు నిర్వహించడం ఎందుకని నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. పోస్టుల భర్తీ విషయంలో రోస్టర్ విధానం అమలు ప్రశ్నార్థకంగానే మిగిలింది.

పారదర్శకంగా ఎంపికలు



ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ల నియామకాల్లో పారదర్శకంగా వ్యవహరిస్తాం. సీనియారిటీ ప్రకారమే ఎంపికలు జరుగుతాయి. రోస్టర్ విధానంపై కమిటీలో నిర్ణయం తీసుకుంటాం. వారం లోపు ఎంపికలు పూర్తి చేస్తాం. – ఐసీడీఎస్ ఇన్‌చార్జ్ పీడీ ప్రశాంతి

వ్యక్తిపై రౌడీ షీటర్ దాడి

నెల్లూరు(సిటీ): ఓ రౌడీ షీటర్ బాటిల్‌తో మరో వ్యక్తిపై దాడి చేసిన ఘటన ఆదివారం జరిగింది. సంతపేటలోని శ్రీనివాసపురంలో టి.రాజేష్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న రౌడీ షీటర్ రామచంద్ర, రాజేష్ తల్లితో ఆదివారం రాత్రి గొడవ పెట్టుకుని ఆమెను దూషించాడు. దీంతో ఆమె విషయాన్ని కుమారుడికి చెప్పింది. అనంతరం రాజేష్ వెళ్లి రామచంద్రను ప్రశ్నించడంతో అతను పక్కనే ఉన్న షోడా బాటిల్‌తో రాజేష్ కడుపులో పొడిచాడు. అంతేకాక అతని కుటుంబ సభ్యులంతా కూడా రాజేష్‌పై దాడిచేసి గాయపరిచారు. దీంతో బాధితుడిని అతని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి, మూడో నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే రాజేష్ మరో నలుగురితో కలిసి, తన ఇంటిపైకి వచ్చి దాడిచేశాడని రామచంద్ర కూడా ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటేశ్వరరాజు ఇద్దరి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేశారు.

ప్రమాదకరంగా బోరు బావి



బూదనం వద్ద చెరువులో ప్రమాదకరంగా ఉన్న బోరు బావి

చిల్లకూరు(గూడూరు): మండలంలోని బూదనం వద్ద చెరువు సమీపంలో వేసిన బోరు బావి ప్రమాదకరంగా ఉంది. ఇటీవల గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు చెరువు సమీపంలో పాలకులు బోరు వేసేందుకు ప్రయత్నించినట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో సుమారు 100 అడుగుల బావిని తవ్విన తర్వాత కాంట్రాక్టర్‌కు, అధికార పార్టీ నాయకునికి మధ్య వివాదం నెలకొనడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో బోరు బావిని అలాగే వదలి వేయడంతో అటువైపుగా వెళ్లే వారు ఎక్కడ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల పలు చోట్ల బోరు బావుల్లో చిన్నారులు పడి మృతి చెందిన ఘటనలు జరగడంతో ఈ బావి విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల అనుమతి లేకుండా బోర్లు ఎలా వేయిస్తున్నారో అర్థం కావడంలేదు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయకుమార్‌ను వివరణ కోరగా బోరు బావిని పూడ్చే ఏర్పాటు చేస్తామని తెలిపారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



నెల్లూరు(బృందావనం) : ములుముడి బస్టాండ్ సెంటర్‌లోని సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో 'దేశంలో కొట్టి చంపే హంతకుల సమూహాలకు వ్యతిరేకంగా ఏకమవ్వండి' అనే నినాదం కలిగిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు షేక్ మహమ్మద్ ఘని మాట్లాడుతూ అల్పసంఖ్యాక వర్గాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 25వ తేదీ వరకు ఎస్డీపీఐ చేపట్టిన జాతీయ ఉద్యమంలో భాగంగా వాల్‌పోస్టర్లు ఆవిష్కరించామన్నారు. సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు అహ్మదుల్లా షరీఫ్, కార్యదర్శి షేక్ అబ్దుల్ రెహమాన్, కోశాధికారి షేక్ రబ్బానీ పాల్గొన్నారు.

లిటిల్‌హార్ట్స్ ఆశ్రమంలో అన్నదానం



నెల్లూరు సిటీ : నగరంలోని బట్వాడిపాళెంలోని లిటిల్‌హార్ట్స్ ఆశ్రమంలో తిరుమూరు సుమంత్ 3వ వర్ధంతి సందర్భంగా జిల్లా సేవాదళ్ కో–ఆర్డినేటర్ పీ టోని ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రమేష్, హుస్సేన్, బీమారావు, గురుప్రసాద్, సుబ్రమణ్యం, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నగదు ఇప్పించాలని డిమాండ్

నెల్లూరు(దర్గామిట్ట) : సీతారామపురం మండలంలోని పోకలవారిపల్లెలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం ఖర్చుచేసిన నగదును ఇప్పించాలని ఆ గ్రామవాసి దాసరి వీరయ్య డిమాండ్‌చేశారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది మరుగుదొడ్ల నిర్మాణం కోసం రూ.లక్ష వరకు ఖర్చుపెట్టినట్లు చెప్పారు, అయితే నగదు తక్కువగా ఇచ్చారన్నారు. జిల్లా అధికారులు స్పందించాలని కోరారు.

సాక్షి సినిమా

ది సినిమా
స్క్రీన్ – 1: గౌతమ్‌నంద: 11.40, 3.00, ఫిదా: 10.20, ముబారకన్ (హిందీ): 7.10
స్క్రీన్ – 2: బాహుబలి – 2: 12.00, 3.30, 7.00, 10.25
స్క్రీన్ – 3: ఫిదా: 11.50, డన్‌కిర్క్(ఇంగ్లిష్): 3.05, వాసుకి: 6.50, ముబారకన్(హిందీ): 9.50
స్క్రీన్ – 4: గౌతమ్‌నంద: 11.55, 3.25, 7,00, 10.10
స్క్రీన్ – 5: ఫిదా: 12.10, 3.15, 6.50, 10.00
ఎస్ 2
స్క్రీన్ – 1: ఫిదా: 11.50, 3.10, 7.00, 10.15
స్క్రీన్ – 2: గౌతమ్‌నంద: 11.30, 2.50, 6.40, 9.55
స్క్రీన్ – 3: వాసుకి: 12.10, 3.30, 9.55, శమంతకమణి: 6.45
లీలామహల్: ఫిదా: 3.10, 6.50, గౌతమ్‌నంద: 11.45, 10.05
అర్చన: గౌతమ్‌నంద: 11.50, 3.15, 6.45, 10,10
సిరి మల్టీప్లెక్స్
స్క్రీన్ – 1: వైశాఖం: 12.00, 7.00, 3.00, 10.00
స్క్రీన్ – 2: మాయామాల్: 12.00, 7.00, 3.00, 10.00
నర్తకీ: నిన్ను కోరి: 11.45, 2,45, 6.45, 9.45

– నెల్లూరు సిటీ

సమస్యలు పరిష్కరించండి మహాప్రభో

గ్రీవెన్స్‌లో బాధితుల వేడుకోలు



సమస్యలు తెలుసుకుంటున్న ఆర్డీఓ వెంకటేశ్వర్లు

నెల్లూరు(వేదాయపాళెం) : ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా సమస్యలు పరిష్కారం కావటంలేదంటూ నగరంలోని ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో పలువురు బాధితులు వాపోయారు. నెల్లూరు ఆర్డీఓ కె.వెంకటేశ్వర్లు, డివిజన్ పరిధిలోని మండలాల ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. భూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయి. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో రెండు వారాలుగా తహసీల్దార్ నరసింహులు అందుబాటులో లేకపోవడంతో అర్జీలు ఇవ్వడానికి వచ్చిన వారు నిరాశకు గురయ్యారు. మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మనోహర్‌లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. నివేశన స్థలాల కేటాయింపు, రేషన్‌కార్డుల మంజూరు, పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ వసుమతి అందుబాటులో లేకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు మంజూరుకోసం అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారు పడిగాపులు కాసి వెనుదిరిగి వెళ్లారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరి

నెల్లూరు(బారకాసు) : ప్రాణాంతక మీజెల్స్ (తట్టు), రూబెల్లా వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించడానికి తప్పనిసరిగా ఎమ్మార్ వ్యాక్సిన్ వేయించాలని రవి చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు నారాయణస్వామి అన్నారు. పీఎంపీ, రవి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వైద్యారోగ్యశాఖ సౌజన్యంతో సోమవారం బుజబుజనెల్లూరులోని డీవీఎస్ఎం జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారు మినహా మిగిలిన వారు వేయించుకోవాలని సూచించారు. జిల్లా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు ఈవీఎస్ నాయుడు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్, హెచ్ఎం సీతారామిరెడ్డి, శేషు స్కూల్ కరస్పాండెంట్ ఆదిశేషు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

నెల్లూరు(పొగతోట) : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే డెంగీని నివారించవచ్చని నగర మేయర్ అబ్దుల్ అజీజ్ అన్నారు. 19వ డివిజన్ బ్యాంకు కాలనీలో విషజ్వరానికి గురైన లత అనే మహిళను సోమవారం మేయర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వ ఉంటే డెంగీ కారక దోమలు ఉత్పత్తి అవుతాయన్నారు. బ్లీచింగ్ చేయమని శానిటేషన్ అధికారులను ఆదేశించామన్నారు. హెల్త్ ఆఫీసర్ శివనాగేశ్వరావు, టీడీపీ నాయకుడు నన్నేసాహెబ్, కార్పొరేటర్లు పిట్టి సత్యనాగేశ్వరరావు, మేకల రామూర్తి, మన్నెం పెంచలయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

- నగరంలోని డివైడర్ల మధ్యలో ఏర్పాటుచేసిన మొక్కలకు బిందు సేద్యం పద్ధతిలో నీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామని అజీజ్ తెలిపారు. ముత్తుకూరు రోడ్డు, కపాడిపాళెం, రైల్వే ఫీడర్స్ రోడ్డు ప్రాంతాల్లో డివైడర్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కార్పొరేటర్లు రాజానాయుడు, దాసరి రాజేష్ పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం



నెల్లూరు(బృందావనం) : నగరంలోని పుర మందిరంలో సోమవారం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపస్మా) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కొన్ని విద్యార్థి సంఘాలు తమ స్వప్రయోజనాలు, ధనార్జన కోసం విద్యాసంస్థల నిర్వాహకులను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయన్నారు. ఇది సరికాదన్నారు. వివిధ విద్యాసంస్థల అధినేతలు మైథిలీ మనోహర్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, విజయకుమార్ రెడ్డి, వెంకట్రామయ్య, శౌరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జేడీఏ సేవలు మరువలేనివి



జేడీఏను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది



గుహుడు దంపతులకు..

నెల్లూరు రూరల్ : జిల్లా వ్యవసాయ శాఖ జేడీఏ హేమామహేశ్వరరావు సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. సోమవారం కార్యాలయ సిబ్బంది పదవీమణ చేసిన జేడీఏకు, కార్యాలయ పర్యవేక్షకురాలు విజయలక్ష్మికి పూలమాలలు, సాలువాలతో సత్కరించారు. ఆత్మ పీడీ ఆనందకుమారి, ఏడీఏ కన్నయ్య, ఏఓలు శ్రీనివాస రాజు, హరికరుణాకర్‌రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

- **నెల్లూరు(వేదాయపాళెం) :** స్థానిక కేఏసీ జూనియర్ కళాశాలలో సోమవారం హిందీపండిట్ పేరిచర్ల గుహుడు పదవీవిరమణ సన్మాన సభను నిర్వహించారు. డీవీఈఓ బీమా వెంకయ్య పాల్గొని మాట్లాడారు. ఆర్ఐఓ బాబుజాకబ్, అడిషనల్ డిప్యూటీ డీఈఓ శేషయ్య, ప్రిన్సిపల్ ఎ.విజయరాజ్‌కుమార్ పాల్గొన్నారు.
- **నెల్లూరు రూరల్ :** జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్‌గా జేఎస్ఎస్ఎం శ్రీధర్‌కుమార్ అందించిన సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.



పశుసంవర్ధక శాఖ జేడీకి..

స్థానిక రైల్వేఫీడర్స్ రోడ్డులోని వెటర్నరీ పాలీక్లీనిక్ ఆవరణంలో జేడీ పదవీవిరమణ సన్మాన సభ జరిగింది. ఇన్‌చార్జి జేడీ రవీంద్రనాథ్ ఠాకూర్, జేడీఏ హేమమహేశ్వరరావు, ఆత్మ పీడీ ఆనందకుమారి, ఉద్యాన శాఖ ఏడీ ఉమాదేవి, ఏపీఎంఐపీ పీడీ రమణారావు, వీఏఎస్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమౌర్య, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటస్వామిరెడ్డి, వీఎల్ఓ అసోసియేషన్ అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

'గిరిజనులు నష్టపోతున్నారు'

నెల్లూరు(సెంట్రల్) : నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు విచారించి చర్యలు తీసుకోవాలని ఆంధ్ర గిరిజనాభివృద్ధి సంస్థ జిల్లా అధ్యక్షుడు కె.రామ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారి వల్ల అసలైన గిరిజనులు నష్టపోతున్నారన్నారు. దీనిపై త్వరలో ఆందోళన చేపడుతామని చెప్పారు.

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్ : స్థానిక వావిలేటిపాడు గ్రామం, నిర్మల శాటిలైట్ నగర్‌లో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న డ్రెయినేజీ కాలువ పనులకు సోమవారం 12వ డివిజన్ కార్పొరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు కుండా వెంకటరమణయ్య, నాశిన శ్రీనివాసులు, విజయ్‌కుమార్, జన్మభూమి కమిటీ సభ్యులు గౌస్ అహ్మద్, కుంచాల విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నెల్లూరు(బృందావనం) : నగరంలోని ఉస్మాన్‌సాహెబ్‌పేటలో ఉన్న శ్రీకోదండరామస్వామి, శ్రీఅన్నపూర్ణ సమేత శ్రీకాశీవిశ్వనాథస్వామి వారిని గ్లోబల్ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. స్వామివారికి విశేష అభిషేకాలు, పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయాల పాలకమండళ్ల చైర్మన్ కొలపర్తి వెంకట రమేష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, సభ్యులు వై.సాయి, వై.విజయ్, మల్లికార్జున, సుందరమ్మ, కిషోర్, వెంగయ్య, ఈఓ జానకి, తదితరులు పాల్గొన్నారు.

తొలగని ఆక్రమణలు

నెల్లూరు(క్రైమ్) : స్థానిక పొదలకూరురోడ్డు విస్తరణ పనుల్లో రాజకీయ ఒత్తిళ్లతో ఆక్రమణలు తొలగించకలేకపోయారు. నూతన రోడ్డు పనులు పూర్తికాకముందే తాజాగా ఆక్రమణలు మొదలయ్యాయి. రోడ్డు ఎడమవైపున ఐదుమీటర్ల విస్తరణ పనులను రెండున్నరేళ్లుగా చేస్తూనే ఉన్నారు. చిన్న, చిన్న బంకులు, పూరిళ్లు తొలగించి విస్తరణ పనులు చేపట్టారు. పొదలకూరురోడ్డు సెంటర్ నుంచి పెద్దాస్పత్రికి వెళ్లే దారిలో ఇళ్ల (ఆక్రమణ) తొలగింపు చేపట్టేందుకు అధికారులు వణికిపోతున్నారు. నగరానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఒత్తిడితో కూడళ్లలో పలు భవనాలు తొలగింపు ప్రక్రియ జరగలేదు. అదే ప్రాంతంలో నూతనంగా నిర్మించిన రోడ్డులో హోటల్, టైర్ల అంగడికి చెందిన వారు ఆక్రమణలకు తెరలేపారు. కొత్తగా వేసిన రోడ్డును ఆక్రమించి వ్యాపార పనులకు వినియోగించుకుంటున్నారు. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. పాత ఆక్రమణల తొలగించడంలోనూ, కొత్తగా ఆక్రమణల దందాను ఆపలేకపోవడంపై ప్రజలనుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

స్వతంత్ర భారత తొలి గవర్నర్ జనరల్ ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో గాంధీజీతో పాటు పాల్గొన్న ఏకైక తెలుగు వ్యక్తి?
1) వావిలాల గోపాలకృష్ణయ్య
2) తెన్నేటి విశ్వనాథం
3) అయ్యదేవర కాళేశ్వరరావు
4) ఎర్నేని సుబ్రమణ్యం

2. కింది వాటిలో మార్కోపోలో రాసిన గ్రంథం?
1) ఏనల్స్ హిస్టరీ ఆఫ్ రాజస్థాన్
2) గైడ్ టు జాగ్రఫీ
3) ది ట్రావెల్స్ 4) నేచురల్ హిస్టరీ

3. 'ఏసియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్'ను సర్ విలియం జోన్స్ ఎప్పుడు స్థాపించాడు?
1) 1784 2) 1786
3) 1788 4) 1792

4. ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు అప్పగించిన హైదరాబాద్ నిజాం ఎవరు?
1) నిజాం అలీఖాన్ 2) సికిందర్‌ఝా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) మీర్ ఉస్మాన్ అలీఖాన్

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) కాకినాడ బాంబు కేసు – ప్రతివాది వెంకట భయంకరాచారి
2) సీతానగర ఆశ్రమం – తూర్పుగోదావరి
3) చిదంబరం పిళ్లై – తిరునల్వేలి కేసు
4) పైవన్నీ సరైనవే

6. పుదుచ్చేరి ప్రాచీన నామం?
1) దేశీయకొండ పట్టణం
2) వాలికొండాపురం
3) బేతవోలు 4) రేవతీ ద్వీపం

7. ఎవరిని వివాహమాడడంతో 'ఇంగ్లండ్ రాజు రెండో చార్లెస్'కు పోర్చుగీసువారు ముంబైను కట్నంగా ఇచ్చారు?
1) కేథరిన్ 2) మేరీ
3) ఇసబెల్లా 4) విక్టోరియా

8. పోర్చుగీసువారు గోవాను శ్రీ కృష్ణదేవరాయల సహాయంతో ఏ సంవత్సరంలో ఆక్రమించారు?
1) 1509 2) 1510
3) 1515 4) 1527

9. గోండుల్లో నరబలిని నిషేధించిన భారతదేశ గవర్నర్ జనరల్ ఎవరు?
1) లార్డ్ హెన్రీ హార్డింజ్
2) చార్లెస్ మెట్‌కాఫ్
3) లార్డ్ విలియం బెంటింక్
4) లార్డ్ ఎల్లెన్‌బరో

10. భారత్‌లోనే తొలి మహిళా విశ్వవిద్యాలయాన్ని డి.కె. కార్వే ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశాడు?
1) 1914 2) 1916
3) 1918 4) 1920

11. 'మొదటి రౌండ్ టేబుల్' సమావేశాన్ని ప్రారంభించిన వారెవరు?
1) రెండో చార్లెస్
2) రెండో జేమ్స్ 3) ఐదో కింగ్ జార్జ్
4) మొదటి చార్లెస్

12. పీష్వా పదవిని లార్డ్ హేస్టింగ్స్ ఏ సంవత్సరంలో రద్దు చేశాడు?
1) 1806 2) 1816
3) 1818 4) 1822

13. ఆంధ్రలో ఉప్పుసత్యాగ్రహంలో అరెస్టయిన తొలి మహిళ ఎవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) మాగంటి అన్నపూర్ణమ్మ
3) ఆచంట రుక్మిణీ లక్ష్మీపతి
4) యామినీ పూర్ణతిలకం

14. కింది వారిలో 'బొబ్బిలి యుద్ధం'తో సంబంధం లేని వారు?
1) తాండ్ర పాపారాయుడు
2) విజయరామరాజు
3) బుస్సీ 4) రాబర్ట్ క్లైవ్

15. జైలులో ఉండి ఐఎన్‌సీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారెవరు?
1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
2) ఎ.సి. మజుందార్
3) మోతీలాల్ నెహ్రూ
4) చిత్తరంజన్ దాస్

16. బాలశాస్త్రి జంబేకర్ స్థాపించిన పత్రిక ఏది?
1) వృత్తాంతిని 2) దిగ్దర్శన్
3) సొంప్రకాశ్ 4) వేద ప్రకాశ్

17. ఆచార్య వినోబాభావే భూదానోద్యమాన్ని పోచంపల్లిలో ఏ తేదీన నిర్వహించారు?
1) 1950 ఏప్రిల్ 18
2) 1951 మే 16
3) 1950 మే 16
4) 1951 ఏప్రిల్ 18

18. గాంధీ–ఇర్విన్ ఒప్పందం (1931 మార్చి 5) ఎక్కడ జరిగింది?
1) వారణాసి 2) పూనా
3) వార్ధా 4) ఢిల్లీ

19. 'రాజసౌధముల నగరం' అని దేన్ని పిలిచేవారు?
1) ఉదయ్‌పూర్ 2) బొంబాయి
3) జైపూర్ 4) కలకత్తా

20. హైదరాబాద్‌లో ఏర్పడిన తొలి ప్రజా ప్రభుత్వంలో హోంశాఖ మంత్రి ఎవరు?
1) మెహదీ నవాజ్‌జంగ్
2) వినాయకరావు కొరాట్కర్
3) దిగంబరరావు బిందూ
4) జి.ఎస్. మేల్కోటే

21. 1792లో మొక్కలు నాటే శిక్ష విధించిన పాలకుడెవరు?
1) హైదరాలీ 2) టిప్పు సుల్తాన్
3) నిజాం అలీఖాన్ 4) సలాబత్ జంగ్

22. వందేమాతరం ఉద్యమ సమయంలో, 1907లో మద్రాస్ కేంద్రంగా ప్రారంభమైన బ్యాంక్ ఏది?
1) యూకో బ్యాంక్
2) ఆంధ్రా బ్యాంక్ 3) ఇండియన్ బ్యాంక్
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

23. సర్ థామస్ మన్రో ఎక్కడ మరణించాడు?
1) ఆదోని 2) ముండ్లపాడు
3) లక్కిరెడ్డిపల్లి 4) పత్తికొండ

24. 'స్వరాజ్' అనే మాటను ఏ ఐఎన్‌సీలో మొదటగా ఉపయోగించారు?
1) 1906 2) 1908
3) 1909 4) 1910

25. 'యంగ్ బెంగాల్ ఉద్యమం' ఏ సంవత్సరంలో ప్రారంభమైంది?
1) 1824 2) 1826
3) 1828 4) 1832

26. కింది వారిలో 'మహర్షి' అనేది ఎవరి బిరుదు?
1) మోతీలాల్ నెహ్రూ
2) బులుసు సాంబమూర్తి
3) సి. రాజగోపాలాచారి
4) సి.ఆర్. దాస్

27. 'బెంగాల్ టైగర్' అని ఎవరిని పిలిచేవారు?
1) రాబర్ట్ క్లైవ్
2) లార్డ్ కారన్‌వాలిస్
3) లార్డ్ జార్జ్ బార్లో 4) లార్డ్ వెల్లస్లీ

28. 1773 రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరిస్తూ చేసిన చట్టం ఏది?
1) 1813 చార్టర్ చట్టం
2) 1833 చార్టర్ చట్టం
3) 1781 జుడికేచర్ చట్టం
4) 1793 చార్టర్ చట్టం

29. అగ్రకుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా కర్సన్ దాస్ ముల్జీ ఏ రాష్ట్రంలో పోరాటం చేశాడు?
1) ఒడిశా 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) బెంగాల్

30. తీర్థయాత్రలపై పన్ను రద్దు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?
1) మెట్కాఫ్ 2) ఆక్లాండ్
3) ఎలెన్‌బరో 4) డల్హౌసీ

31. భారతదేశంలో 'విప్లవాల కేంద్రం' అని పిలిచే ప్రాంతం ఏది?
1) దండి 2) చంపారన్
3) మీరట్ 4) కాన్పూర్

32. 'షాబందర్' అధికారి విధి?
1) అంతఃపుర విషయాలు
2) విద్యా విషయాలు
3) ఓడరేవు విషయాలు
4) యుద్ధ విషయాలు

33. ఫ్రెంచ్‌వారు భారతదేశాన్ని ఏ సంవత్సరంలో వదిలి వెళ్లిపోయారు?
1) 1954 2) 1959
3) 1961 4) 1962

34. శిశిరకుమార్ ఘోష్ 'అమృతబజార్' పత్రికను ఎక్కడ నుంచి ప్రచురించారు?
1) కలకత్తా 2) మద్రాస్
3) బొంబాయి 4) కాన్పూర్

35. యుద్ధాల్లో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన బ్రిటిష్ సైనికుల సహాయార్థం ఏర్పాటు చేసిన నిధి?
1) వెల్లస్లీ నిధి
2) బెంటింక్ నిధి 3) మెట్కాఫ్ నిధి
4) క్లైవ్ నిధి

36. పూనా ఒప్పందం అంటే..?
1) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాల్లో మార్పులు చేయకపోవడం
2) షెడ్యూల్ కులాల వారి నియోజకవర్గాలను జనరల్‌గా మార్పు చేయడం
3) జనరల్ నియోజకవర్గాల్లో కొన్నింటిని షెడ్యూల్ కులాల వారికి కేటాయింపు
4) షెడ్యూల్ కులాల వారికి కేటాయించిన నియోజకవర్గాలను పూర్తిగా రద్దు చేయడం

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) యానాం – ఫ్రెంచ్
2) గోవా – పోర్చుగీసు
3) పులికాట్ – డచ్చి
4) పైవన్నీ సరైనవే

38. స్వతంత్ర భారతదేశ తొలి గవర్నర్ జనరల్ ఎవరు?
1) సి. రాజగోపాలాచారి
2) లార్డ్ మౌంట్‌బాటెన్
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) కె.ఎం. ఫణిక్కర్

39. వాస్కోడిగామాకు సమకాలీనుడైన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?
1) ఖిజిర్‌ఖాన్ 2) ముబారక్‌షా
3) సికిందర్ లోడి 4) ఇబ్రహీం లోడి

40. దాదాభాయ్ నౌరోజీ ఇంగ్లండ్‌లో స్థాపించిన సంస్థ ఏది?
1) ది లండన్ ఇండియన్ సొసైటీ
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ పేట్రియాట్స్ సొసైటీ
4) లండన్ పార్సీ సొసైటీ

41. అనిబిసెంట్ 'దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధురాలి'గా ఏ సంవత్సరంలో బాధ్యతలు చేపట్టారు?
1) 1905 2) 1907
3) 1910 4) 1912

42. 'పాలేరు' అనే నాటకం రాసిందెవరు?
1) ఎండ్లూరి సుధాకర్
2) కత్తి పద్మారావు
3) బొజ్జా తారకం
4) బోయి భీమన్న

43. ఉప్పు తయారీ, అమ్మకాలపై గుత్తాధిపత్యం పొందిన తొలి విదేశీయులు ఎవరు?
1) పోర్చుగీసువారు
2) డచ్చివారు 3) బ్రిటిషర్లు
4) ఫ్రెంచ్‌వారు

44. కింది వాటిలో సరికాని జత ఏది?
1) ప్రఫుల్ల చంద్రరాయ్ – బెంగాల్ కెమికల్ ఫ్యాక్టరీ
2) కామన్‌వీల్ పత్రిక – అనిబిసెంట్
3) ప్రాచ్య కళల అధ్యయనం కేంద్రం – అవనీంద్రనాథ్ ఠాగూర్
4) రిప్పన్ కళాశాల స్థాపన – డబ్ల్యు.సి. బెనర్జీ

45. పోర్చుగీసువారితో పాటు క్రైస్తవ మత ప్రచారం కోసం భారత్ వచ్చిన వారెవరు?
1) హ్యుజినాట్స్
2) ప్యూరిటన్లు 3) టాబరెట్లు
4) జెస్యూట్లు

46. మైఖేల్ మధుసూదన్ దత్ ఏ భాషలో కవిత్వాన్ని వెలువరించారు?
1) కన్నడ
2) బెంగాలీ
3) పంజాబీ
4) ఒరియా

47. ఇంగ్లిష్‌వారిపై జిజియా పన్ను విధించిన మొగల్ రాజెవరు?
1) మొదటి షా ఆలం
2) బహదూర్‌షా జాఫర్
3) ఔరంగజేబు
4) షాజహాన్

48. 'అమర్ సోనార్ బంగ్లా...' గీతాన్ని రాసిన వారెవరు?
1) మైఖేల్ మధుసూదన్ దత్
2) ముల్కరాజ్ ఆనంద్
3) దీనబంధు మిత్ర
4) రవీంద్రనాథ్ ఠాగూర్

49. ఇంగ్లండ్‌లో ఉన్న 'ఇండియన్ హౌస్' ఎవరి కార్యాలయం పేరు ?
1) ఎస్.ఎ. డాంగే 2) వి.డి. సావర్కర్
3) దాదాభాయ్ నౌరోజీ
4) శ్యాంజీ కృష్ణవర్మ

50. 1930లో 'ముస్లిం లీగ్' వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది?
1) పాట్నా 2) అలహాబాద్
3) లాహోర్ 4) ఢాకా

51. 'కలకత్తా చీకటి గది' ఉదంతంనాటి (1756 జూన్ 20) బెంగాల్ గవర్నర్ ఎవరు?
1) వన్సిట్టార్ 2) రాబర్ట్ క్లైవ్
3) వాట్సన్ 4) డ్రేక్

52. కింది వాటిలో సరైన జత ఏది?
1) రామ్‌గఢ్ ఐఎన్‌సీ – 1940
2) సేనాపతి బాపట్ – అభినవ భారత్
3) ఒరుగంటి వెంకటసుబ్బయ్య – పల్లిపాడు ఆశ్రమం
4) పైవన్నీ సరైనవే

53. బక్సార్ యుద్ధం ఏ తేదీన జరిగింది?
1) 1764 అక్టోబర్ 22
2) 1791 నవంబర్ 16
3) 1757 ఆగస్టు 12
4) 1765 జూన్ 20

54. సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో ఇంగ్లండ్ ప్రధానమంత్రి ఎవరు?
1) రామ్సేమాక్ డోనాల్డ్
2) లాయిడ్ జార్జి 3) గ్లాడ్‌స్టోన్
4) స్టాన్లీ బాల్డ్విన్

55. శ్రీపాద అమృతడాంగే ప్రచురించిన పత్రిక ఏది?
1) లాంగల్ 2) ది సోషలిస్ట్
3) ధూమకేతు 4) ఆత్మశక్తి

సమాధానాలు

1) 4	2) 3	3) 1	4) 1	5) 4
6) 2	7) 1	8) 2	9) 1	10) 2
11) 3	12) 3	13) 3	14) 4	15) 4
16) 2	17) 4	18) 4	19) 4	20) 3
21) 2	22) 3	23) 4	24) 1	25) 1
26) 2	27) 4	28) 3	29) 2	30) 2
31) 4	32) 3	33) 1	34) 1	35) 4
36) 3	37) 4	38) 2	39) 3	40) 1
41) 2	42) 4	43) 1	44) 4	45) 4
46) 2	47) 3	48) 4	49) 4	50) 2
51) 4	52) 4	53) 1	54) 2	55) 2

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

What is the average speed of..



B. Ravipal Reddy
Director,
SIGMA,
Hyderabad.

TIME AND DISTANCE

"Time and Distance" is important topic for bank exams and other competitive exams. Here formulas, units and unit's conversion are important topics.

1. **Formulas**
The sound system in cinema theatre is 'DTS'. It is very is to remember.
D = T × S
$T=\frac{D}{S}$; $S=\frac{D}{T}$
D- Distance; T- Time, S-Speed

2. **Units**
If Distance in km and Time in hours then Speed should be in: km/hr
If Distance in meters and Time in sec. then Speed should be in: m/sec

3. **Units conversion**
1 km = 1000 m
1 hr = 3600 sec
To convert speed from km/hr to m/sec, multiply by $\frac{5}{18}$
To convert speed from m/sec to km/hr, multiply by $\frac{18}{5}$

4. If a person travelled two equal distances at 'x' km/hr and 'y' km/hr, then his average speed $=\frac{2xy}{x+y}$

5. If a person travelled three equal distances at 'x' km/hr, 'y' km/hr and 'z' km/hr, then his average speed $=\frac{3xyz}{xy+yz+zx}$

6. If a person travelled two or more than two equal or unequal distances with different speeds, then his average speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$

7. If two persons A and B start at the same time from two points P and Q towards each other and after crossing they take T_1 and T_2 hours in reaching Q and P respectively, then A's Speed : B's Speed $=\sqrt{T_2} : \sqrt{T_1}$

8. If the time taken is constant, the distance travelled is proportional to the speed, that is, more the speed more the distance travelled in the same time.

9. If the speed is constant, the distance travelled is proportional to the time taken, that is, more the distance travelled, more the time taken at the same speed.

10. If the distance travelled is constant, the speed is inversely proportional to the time taken, that is , more the speed, less the time taken for the same distance travelled.

EXAMPLES

BANK POs, Clerks Special
Quantitative Aptitude

1. A car covers a distance of 816 km in 12 hours. What is the speed of the car?
1) 60 km/hr 2) 62 km/hr
3) 64 km/hr 4) Can't be determined
5) None of these

Sol: Speed $=\frac{816}{12}$ =68 km/ hr ***Ans: 5***

2. A car travels a distance of 75 km at the speed of 25 km/hr. It covers the next 25 km of its journey at the speed of 5 km/hr and the last 50 km of its journey at the speed of 25 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 25 km/hr
3) 15 km/hr 4) 12.5 km/hr
5) None of these

Sol: Time taken to cover first 75 km of distance $=\frac{75}{25}=3$ hrs
Time taken to cover next 25 km of distance $=\frac{25}{5}=5$ hrs
Time taken to cover last 50 km of its journey $=\frac{50}{25}=2$ hrs
Average Speed $=\frac{\text{Total distance}}{\text{Total time}}$
$=\frac{75+25+50}{3+5+2}$
$=\frac{150}{10}=15$ km/hr ***Ans: 3***

3. The speed of truck is $\frac{1}{3}^{rd}$ of the speed of a train. The train covers 1230 km in 5 hours. What is the speed of the truck?
1) 85 km/hr 2) 82 km/hr
3) 81 km/hr 4) 87 km/hr
5) None of these

Sol: The speed of the train $=\frac{1230}{5}=246$ km/hr
The speed of the truck $=\frac{1}{3}\times 246 = 82$ km / hr ***Ans: 2***

4. The average speed of a bus is 2½ times the average speed of a tractor. The tractor covers 336 km in 21 hours. How much distance will the bus cover in 12 hours?
1) 380 km 2) 440 km
3) 360 km 4) 460 km
5) None of these

Sol: The speed of the tractor $=\frac{336}{21}=16$ km/hr
The speed of the bus $=\frac{5}{2}\times 16 = 40$km/hr
The bus covered distance in 12 hours = 12 × 40 = 480 km ***Ans: 5***

5. A man walks at the speed of 4 km/hr and runs at the speed of 8 km/hr. How much time will the man require to cover a distance of 24 km, if he completes half of his journey (12 km) walking and half of his journey running?
1) 3 hours 2) 6 hours
3) 12 hours 4) 5 hours
5) None of these

Sol: The time of first half of his journey $=\frac{12}{4}=3$ hours
The time of second half of his journey $=\frac{12}{8}=1\frac{1}{2}$ hours
The time for total journey $=3+1\frac{1}{2}=4\frac{1}{2}$ hours ***Ans: 5***

6. What is the respective ratio between the speed of train and speed of a car, if the car covered 364 km in 7 hours and the train covered 195 km in 3 hours?
1) 5 : 4 2) 4 : 5
3) 13 : 5 4) 5 : 13
5) None of these

Sol: The required ratio $=\frac{195}{3}:\frac{364}{7}=65:52=5:4$ ***Ans: 1***

7. A tourist bus covers a distance of 522 km at the speed of 58 km/hr in 11 hours. If the bus halted at a tourist spot in the middle of the journey, for how much time did it halt?
1) 30 minutes 2) 1 hour
3) 1 hr 30 minutes
4) 2 hours
5) None of these

Sol: The time for total journey (without halting)$=\frac{522}{58}$ =9 hours
The time for total journey (with halting) = 11 hours
The tourist bus halted time = 11 − 9 = 2 hours ***Ans: 4***

Previous questions from different bank exams

1. The average speed of a bus is three-fifth of the average speed of a car which covers 3250 km in 65 hours. What is the average speed of the bus?
1) 30 km/hr 2) 20 km/hr
3) 35 km/hr 4) 36 km/hr
5) None of these

Sol: The average speed of the car $=\frac{3250}{65}$ =50 km/hr
The average speed of the bus $=\frac{3}{5}\times 50$ =30 km/hr ***Ans: 1***

2. Two children A and B start running from the same points P along a circular path in opposite directions. The radius of the circular path is 14 meter. B's speed is 9 meter per minute and the two children meet each other after 4 minutes. What was A's speed in meters per minutes?
1) 12 2) 14
3) 11 4) 13
5) None of these

Sol: The circumference of the circular path $=2\pi r=2\times\frac{22}{7}\times 14=88$ meters
Distance covered by B = T× S = 4 × 9 = 36 meters
Remaining path to covered by A = 88 − 36 = 52 meter
So, A covers the distance 52 meter in 4 minutes
A's speed $=\frac{52}{4}=13$m/min. ***Ans: 4***

3. A car travels a distance of 45 km at the speed of 15 km/hr. It covers the next 50 km of its journey at the speed of 25 km/hr and the last 25 km of its journey at the speed of 10 km/hr. What is the average speed of the car?
1) 40 km/hr 2) 24 km/hr
3) 15 km/hr 4) 18 km/hr
5) None of these

Sol: Time for first 45 km $=\frac{45}{15}=3$hrs
Time for next 50 km$=\frac{50}{25}=2$ hrs
Time for last 25 km $=\frac{25}{10}=2.5$hrs
The average speed: $=\frac{\text{Total distance}}{\text{Total Time}}$
$\frac{45+50+25}{3+2+2.5}=\frac{120}{7.5}=16$ km/hr ***Ans: 5***

4. A car reached Raipur from Somgarh in 35 minutes with an average speed of 69 km/hr. If the average speed is increased by 36 km/hr, how much time will it take to cover the same distance?
1) 24 min. 2) 27 min.
3) 23 min. 4) 29 min.
5) None of these

Sol: Speed = 69 km/hr
Time = 35 minutes $=\frac{35}{60}$ hours
Distance $=\frac{35}{60}\times 69$ km/hr
Second case Speed = 69 + 36 = 105 km/hr
Second case time $=\frac{35}{60}\times 69\times\frac{1}{105}=\frac{23}{60}=23$ minutes ***Ans: 3***

5. A person travelled from his house to office at 15 km/hr and office to house at 60 km/hr. The time for total journey is 30 minutes. Then find the distance between house and office?
1) 6 km 2) 12 km
3) 18 km 4) 24 km
5) None of these

Sol: His average speed $=\frac{2\times 15\times 60}{15+60}$
$=\frac{1800}{75}=24$km/hr
Time = 30 minutes = ½ hr
Total distance (house to office and office to house) = ½ × 24 = 12 km
The distance between house and office $=\frac{12}{2}=6$ km. ***Ans: 1***

6. A person travelled from house to office at 3 km/hr and reached his office 9 minutes late, next day he travelled from house to office at 4 km/hr and reached 6 minutes early. Find the distance between house and office?
1) 3 km 2) 5 km
3) 4 km 4) 3 ½ km
5) None of these

Sol: 1^{st} day:
Let Distance = x km
Speed = 3 km/hr
Time = $\frac{x}{3}$ hrs
2^{nd} day:
Distance = x km
Speed = 4 km/hr
Time $=\frac{x}{4}$ hrs
The time difference in 2 days = 9 + 6 = 15 minutes
$=\frac{15}{60}$ hrs = ¼ hrs
According to the question
$\frac{x}{3}-\frac{x}{4}=\frac{1}{4}$
$4x - 3x = 3$
$x = 3$ km ***Ans: 1***

పూరించండి

కింద ఉన్న జంతువుల పేర్లు వాటికి ఎదురుగా ఉన్న ఖాళీలలో పూరించండి



G _ _ B _ _ _


_ O _ _ E

_ E _

R _ _ _ _ E _

_ _ _ K

దారి చూపండి..!



ఔనా!



మన కనురెప్పలపై సగటున 550 వెంట్రుకలు ఉంటాయి



ప్రాచీన ఈజిప్టులో పిల్లిని ప్రమాదవశాత్తూ చంపినా ఉరిశిక్ష విధించేవారు



చదరంగం పుట్టింది మనదేశంలోనే. కాలక్రమంలో విశ్వమంతా వ్యాప్తిచెందింది.



ప్రపంచవ్యాప్తంగా అపరిశుభ్ర నీటి కారణంగా ఏటా 34 లక్షల మంది మరణిస్తున్నారు

నాన్నా చెప్పవా?

రాబీస్ వ్యాధి కుక్కలు కరిస్తేనే వస్తుందా?



లూయిపాశ్చర్ అనే శాస్త్రవేత్త క్రీ.శ.1885లో రాబీస్ వ్యాధికి టీకా మందుని కనిపెట్టడానికి ముందు ఈ ప్రపంచాన్ని గడగడలాడించిన వ్యాధుల్లో రాబీస్ ఎన్సిఫిలిటీస్ వ్యాధి కూడా ఒకటి. ఇది ఒకానొక వైరస్ ద్వారా వస్తుంది. ఈ వైరస్‌ని కలిగి ఉండే కుక్కలు మనుషులను కరిచినప్పుడు, కొరికినప్పుడు అయిన గాయాల ద్వారా వ్యాధికి సంబంధించిన వైరస్‌లు మనుషుల శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఆ తరువాత గాయం ఉన్న చోట ఉండే నాడీకణాల ద్వారా కేంద్ర నాడీమండలంలోకి చేరుకుని, శరీరంలోని అన్ని నాడుల్లోకి వైరస్ వ్యాపిస్తుంది. ఆ తరువాత దాదాపుగా మన శరీరంలోని ప్రతి అవయవం పైన వైరస్ తన ప్రభావాన్ని చూపిస్తుంది. వ్యాధి ఎంత కాలానికి మొదలవుతుంది అనేది కుక్క కరిచిన ప్రదేశంపై ఆధారపడి ఉన్నప్పటికి సాధారణంగా 8 వారాలలో వ్యాధి లక్షణాలు కనిపించడం మొదలవుతాయి. కుక్క కరిచిన చోట నొప్పి, దురదతో మొదలై క్రమక్రమంగా తలనొప్పి, వాంతులు, విరోచనాలు వంటి పలు దశలను దాటి, వివిధ రకాల మానసిక వైకల్యాలు, భయాలు మొదలవుతాయి. ముఖ్యంగా రాబీస్ వ్యాధి వచ్చిన వ్యక్తులు నీరన్నా, నీటి చప్పుడన్నా హడలిపోతారు. వ్యాధి బాగా ముదిరాక గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యవస్థకు పక్షపాతం వచ్చి వ్యాధిగ్రస్తుడు చనిపోతాడు. రాబీస్ వ్యాధి కుక్కల ద్వారానే కాక కోతులు, గబ్బిలాలు, రకూన్స్, నక్కలు, తోడేళ్లు, ముంగిసలు, ఇంకా ఇతర మాంసాహార వన్య ప్రాణుల ద్వారా కూడా మనుషులకు సంక్రమించవచ్చు. ఇలాంటి జంతువులు ఏవి కొరికినా వాటి ద్వారా కూడా రాబీస్‌వ్యాధి వచ్చే అవకాశం టుంది. అయితే పాములు, తాబేళ్లు, ఉడుతలు, కుందేళ్లు, తేనెటీగలు, పక్షులు వంటి కొన్ని జంతువులు మాత్రం రాబీస్ వ్యాధికారక క్రిమి వాహకాలుగా ఉండవు.

జవాబులు: Ans: gobbler, goose, hen, rooster, duck


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి.






పక్కన ఉన్న నాలుగు నీడల్లో ఇక్కడ ఉన్న కుందేలు బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి.






బొమ్మను గీయండి - రంగులు వేయండి

కింద ఉన్న బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి. రంగులు వేయండి.



చుక్కలు కలపండి - రంగులు వేయండి





ముఖద్వారాలు పూడి.. వేట ఆగి

ప్రకృతిలో వస్తున్న మార్పులు, సముద్రంలో కలుస్తున్న అనేక వ్యర్థాలు వెరసి గత మూడు నెలలుగా సముద్రంలో మత్స్య సంపద నశించి ఒక్క చేపైనా దొరకడం లేదు. ఆపై మూడు వారాలుగా సముద్రపు ముఖద్వారాలు పూడిపోయి మత్స్యకారుల వేట పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గంగపుత్రులు వేట సాగక, పూట గడవక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.



కొండూరుపాళెం వద్ద ఒడ్డున పడవలు

- మూడువారాలుగా వేట లేక పస్తులతో గంగపుత్రులు
- వరుస కష్టాలతో అల్లాడుతున్న వైనం

వాకాడు(గూడూరు) : జిల్లాలో కావలి నుంచి తడ వరకు 12 తీర ప్రాంత మండలాల్లో 113 మత్స్యకార గ్రామాలున్నాయి. 13 సముద్రపు ముఖద్వారాలున్నాయి. అందులో జువ్వలదిన్నె, ముత్తుకూరు, శ్రీహరికోట పులికాట్ ద్వారాలు మినహా మిగిలినవి ఇసుక మేటలతో పూర్తిగా కప్పేయడంతో వేట ఆగిపోయింది. దీంతో వేట తప్ప ఇతర పని తెలియని 56 వేల మత్స్యకార కుటుంబాలు లేక ఆకలితో అలమటిస్తున్నాయి. మత్స్యకారులకు 38 మరపడవలు, ఐదు వేలకు పైగా ఇంజన్, సాధారణ బోట్లున్నాయి.

ఏదో ఒక అవాంతరం..


గత రెండేళ్లుగా సముద్రంలో ప్రకృతి విపత్తులు, పెరుగుతున్న డీజిల్ ధరలు, పరిశ్రమల కాలుష్యం వెరసి వేట గగనమవుతుంది. ముఖ్యంగా గత మూడునెలలుగా తీర ప్రాంత గంగపుత్రులు పలు అవాంతరాల కారణంగా ఖర్చులు తప్ప ఆదాయం రాక బోట్లను ఒడ్డున లంగరు వేసి నిరీక్షిస్తున్నారు. మరోవైపు మత్స సంపద దొరికినా గిట్టుబాటు ధర లభించకపోవడంతో వారి జీవనం దయనీయంగా మారింది. వేట విరామం సమయంలో పరిహారం చెల్లించడంలో రెండేళ్లుగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటోంది. గతంలో సముద్రంలో 15 కిలోమీటర్ల దూరంలో వేట చేస్తే మత్స్యసంపద విరివిగా దొరికేది. అలాంటిది నేడు 40 కిలోమీటర్లు దూరం వరకు వేట చేసినా చేపలు దొరకడంలేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన వరుస అల్పపీడన ద్రోణిల కారణంగా నేటికి సముద్రం కసురుపై ఉంది. ప్రస్తుతం కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో చేపలకు గిరాకీ బాగుంది. పండు చేప కేజీ ధర రూ.400 నుంచి రూ.450 వరకు ధర పలుకుతోంది. మిగిలిన చేపలకు రూ.200 నుంచి 250 వరకు కేజీ ధర ఉంది. అయితే సముద్రంలో సుమారు 55 కిలోమీటర్ల వరకు మత్స్య సంపద జాడ కనిపించడం లేదు.

ముఖద్వారాలు పూడి వేట ఆగిపోయింది



వేట లేక, చేతిలో చిల్లిగవ్వలేక పస్తులతో ఉన్నాం. అప్పులు చేసి పూట గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం చేపలకు మంచి గిరాకీ ఉన్నప్పటికీ వేట సాగకపోవడం చాలా బాధగా ఉంది.– **కృష్ణ, మత్స్యకారుడు**

కూలీలుగా వెళుతున్నాం



వేట విరామం పూర్తయినప్పటి నుంచి ఒక్క రోజు కూడా వేట చేయలేదు. సముద్రంలోకి వెళ్లడానికి ఎటూ దారి లేకపోయింది. బోట్లు, వలలు ఒడ్డున పెట్టి కడుపు నింపుకోవడానికి కూలీలుగా వెళుతున్నాం.– **సోమయ్య, మత్స్యకారుడు**



వేట లేక ఖాళీగా ఉన్న మత్స్యకారులు

ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి శిక్షణ

నెల్లూరు(మినీబైపాస్) : భారత వైమానిక దళంలో 'సెంట్రల్ ఎయిర్‌మెన్ సెలక్షన్ బోర్డు' వారిచే గ్రూప్ 'వై' ఐఎఫ్ (ఎస్) ట్రేడ్‌లో కమాండో విభాగంలో నియామకాల కోసం వచ్చే నెల 9 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని సెట్నల్ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ సి.సుబ్రమణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత వివరాల కోసం www.airm enreection.gov.in వెబ్‌సైట్‌ను చూడాలన్నారు. ర్యాలీలో పాల్గొనదలచిన వారికి ముందస్తుగా శిక్షణను ఈనెలలో తమ శాఖ ద్వారా ఇస్తామని చెప్పారు. అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి, స్టడీ మెటీరియల్, ట్రాక్ సూట్, షూస్ మరియు రాత పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు నెల్లూరులోని కరెంటాఫీస్ సెంటర్‌లో ఉన్న సెట్నల్ కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు

ఆటోడ్రైవర్‌కు తీవ్రగాయాలు

నెల్లూరు సిటీ : స్థానిక ఎన్టీఆర్‌నగర్ జాతీయ రహదారిపై వెళుతున్న ఆటోను వేగంగా కారు ఢీకొనడంతో ఆటోడ్రైవర్‌కు తీవ్రగాయాలైన సంఘటన సోమవారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. టీపీగూడూరు మండలం నక్కలవారిపాళెంకు చెందిన వెల్లశిరి శ్యామ్ ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. సోమవారం ఉదయం అతను టీపీగూడూరు నుంచి బాలాజీనగర్‌కు బియ్యం బస్తాలు రవాణా చేస్తుండగా ఎన్టీఆర్‌నగర్ జాతీయ రహదారిపై కావలి వైపు నుంచి చెన్నై వైపు వెళుతున్న కారు వేగంగా ఆటోను ఢీకొంది. దీంతో ఆటో డివైడర్ పైకి ఎక్కి బోల్తాపడింది. శ్యామ్‌కు తీవ్రగాయాలవడంతో స్థానికులు గుర్తించి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. నార్త్ ట్రాఫిక్ ఏఎస్సై వీవీ రమణరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన చంద్రబాబు



ధర్నా చేస్తున్న నాయకులు, నిరుద్యోగులు



ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు
- ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నెల్లూరు(అర్బన్) : సీఎం చంద్రబాబునాయుడు నిరుద్యోగులను మోసం చేశాడని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు విమర్శించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1.42 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నెల్లూరు గాంధీబొమ్మ నుంచి వీఆర్సీ మీదుగా కలెక్టరేట్ వరకు ప్రదర్శన జరిగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడారు. నెల్లూరు ఉపాధి కార్యాలయంలో 52,040 మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారన్నారు. ఉన్నత విద్యనభ్యసించిన వారంతా కలుపుకొంటే 1,50,000 మంది ఈ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. గద్దెనెక్కి మూడేళ్లు గడిచినా కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగులను ఇంటికి పంపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. చంద్రబాబు చెప్పేదొకటి చేసేదొకటని మరోసారి నిరూపితమైందన్నారు. అనంతరం జేసీ ఇంతియాజ్ అహ్మద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు బాలసుబ్రహ్మణ్యం, కిరణ్, జిల్లా మహిళా కన్వీనర్ దేవి, నాయకులు ప్రసాద్, సుధీర్, ఫయాజ్ పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏలో ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(టౌన్) : సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ)లో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హత గల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, డైట్ లెక్చరర్స్, స్కూల్ అసిస్టెంట్‌లు 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి ఎం.వి.రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (మహిళా గెజిటెడ్ హెడ్‌మాస్టర్ (గ్రేడ్–2) అసిస్టెంట్ ఏఎంఓ ఉర్దూ, సెక్టోరల్, అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థినుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న దృశ్యం

సోమశిల(ఆత్మకూరు) : రాష్ట్రస్థాయి సెపెక్‌తక్రా క్రీడా పోటీల్లో అనంతసాగరం మండలంలోని రేవూరుకు చెందిన విద్యార్థినులు ప్రతిభ చూపారు. సోమవారం రేవూరు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అన్వర్ బాషా మాట్లాడుతూ కర్నూలు జిల్లా కేంద్రంలో ఈనెల 28 నుంచి 30 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్‌తక్రా పోటీలు జరిగాయన్నారు. జిల్లా జట్టులో తమ పాఠశాలకు చెందిన ధనమ్మ, రేవతి, ప్రవల్లిక, కళ్యాణి పాల్గొన్నారని, ఈ పోటీల్లో జిల్లాకు 3వ స్థానం లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా వారి శిక్షణ ఇచ్చిన పీఈటీ అరోరాను ఆయన అభినందించారు.

హోరాహోరీగా సాగిన క్రికెట్ మ్యాచ్

వెంకటగిరిరూరల్ : పట్టణంలోని తారకరామ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న సౌత్‌జోన్ అండర్–19 క్రికెట్ పోటీల్లో భాగంగా సోమవారం అనంతపురం–విశాఖపట్నం జట్ల మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగింది. మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 103 ఓవర్లకు 219 పరుగుల చేసింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 104.3 ఓవర్లకు 219 పరుగు చేసి ఆలౌటైంది. అనంతరం విశాఖపట్నం జట్టు మొదటి విన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 49 ఓవర్లకు 132 పగురులు చేసింది. ఈ జట్టులో జోగేష్ 86, ప్రియమ్ ఆశీష్ 18 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. మంగళూరం ఈ జట్టు సెకండ్ ఇన్నింగ్స్ ఆడనుంది.

ముగిసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు



విజేతగా నిలిచిన నార్తుమోపూరు జట్టు

విడవలూరు (కోవూరు) : మండల కేంద్రమైన విడవలూరు దళితవాడలో గత మూడు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. డక్కా రామయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో విజేతగా అల్లూరు మండలం నార్తు మోపూరు జట్టు నిలచింది. ఈ జట్టుకు రూ.7,116 నగదును అందజేశారు. రెండో స్థానంలో వసుధ మెమోరియల్ ముదివర్తి జట్టుకు రూ.5,116, మూడో స్థానంలో నిలచిన డక్కా రామయ్య మెమోరియల్ విడవలూరు జట్టుకు రూ.4,116, నాలుగో స్థానంలో నిలచిన ఊటుకూరు పెదపాళెం జట్టుకు రూ.3,116, ఐదో స్థానంలో నిలచిన ముదివర్తి–బి జట్టుకు రూ.2,116 అందజేశారు.

అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన మాస్టర్ అథ్లెట్



పతకం సాధించిన రాధ

వెంకటగిరి : వెంకటగిరికి చెందిన మాస్టర్ అథ్లెట్ ధనియాల రాధ గత నెల 22, 23 తేదీల్లో మలేసియాలో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని డిస్కస్‌త్రో, 400 మీటర్లు పరుగుపందెంలో వెండి, కాంస్య పతకాలు సాధించింది. జిల్లా తరపున హాజరైన ఆరుగురు మహిళల్లో రాధతోపాటు ఆమె సోదరి కె.రాజ్యలక్ష్మి డిస్కస్‌త్రోలో బంగారుపతకం సాధించింది. ప్రస్తుతం ఆమె కావలిలో ఉంటుంది. వెంకటగిరి నేపథ్యం ఉన్న ఇద్దరు మహిళలు అంతర్జాతీయ పోటీల్లో రాణించి పతకాలు సాధించడంపై పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. కాగా రాధ వైఎస్సార్ సీపీ మహిళా విభాగం నేతగా కొనసాగుతున్నారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | మంగళవారం | ఆగస్టు | 1 | 2017 సాక్షి

ఆ కుటుంబంపై విధి చిన్న చూపు చూసింది. ఆటో తోలుకుంటూ సంతోషంగా సాగిపోతున్న ఆ కుటుంబాన్ని క్యాన్సర్ భూతం విచలితం చేసింది. ఆ ఇంటి యజమానిని క్యాన్సర్ మంచానికి పరిమితం చేసింది. దొరికిన దగ్గరల్లా అప్పులు చేసి భర్త వైద్యానికి భార్య ఖర్చు పెట్టింది. ఇప్పుడు చేతిలో రూపాయ లేక.. ఆదుకునే వారు లేక పూటగడవని దుర్భరాన్ని ఎదుర్కొంటుంది. బిడ్డలతో పాటు తానూ పస్తుంటున్న దయనీయ స్థితిలో ఆ ఇంటి ఇల్లాలు కొట్టుమిట్టాడుతోంది.

కన్నీళ్లు తాగుతూ..
క్షుద్బాధను దిగమింగుతూ..


లేవలేని స్థితిలో శల్యమవుతున్న శరీరంతో ఉన్న శ్రీనివాసులురెడ్డి

- క్యాన్సర్ వ్యాధితో భర్త మంచానికే పరిమితం
- చంటి బిడ్డకు పాలు పట్టలేని దయనీయ స్థితిలో తల్లి
- ఇద్దరు ఆడపిల్లలతో బతుకు పోరాటం


చంటి బిడ్డతో పద్మజ

కోవూరు :

మానవత్వం ఉన్న వారి కోసం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ అభాగ్యుడి భార్యా, బిడ్డలు ఎదురు చూస్తున్నారు. కోవూరు మండలం ఎన్ఎస్ఆర్ కాలనీకి చెందిన నెల్లూరు శ్రీనివాసరెడ్డి భార్య పద్మజ, ఆరేళ్ల కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరెడ్డి ఆటోను ఫైనాన్స్‌లో తీసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇంతలో భార్య మళ్లీ గర్భవతి అయింది. ఏడాది క్రితం శ్రీనివాసరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో ఆస్పత్రికి వెళ్లగా పిడుగుపాటు లాంటి వార్త ఆ కుటుంబాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. శ్రీనివాసులరెడ్డికి క్యాన్సర్ సోకిందని, ఇప్పటికే ముదిరిపోవడంతో నయం చేసే వీల్లేదని, వైద్యం చేసినా ప్రయోజనం లేదని డాక్టర్లు నిర్ధారించారు. ఇంతలో భార్య పద్మజ మరో ఆడపిల్లకు జన్మనించింది. అనారోగ్యంతో మంచానికి పరిమితమైన శ్రీనివాసరెడ్డి ఆటో ఫైనాన్స్ కట్టకపోవడంతో ఫైనాన్స్ సంస్థ ఆటోను తీసుకెళ్లిపోయింది. వ్యాధి తీవ్రత పెరగడంతో కదలలేక మంచానికే పరిమితమయ్యాడు. దీంతో అతని భార్య పద్మజ అవకాశం ఉన్న ప్రతి ఒక్కరి దగ్గర దాదాపు రూ.4 లక్షల వరకు అప్పులు చేసి భర్త శ్రీనివాసరెడ్డికి వైద్యం చేయించింది. అయినా అతని ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. అప్పులు ఇచ్చే వారు సైతం కరువయ్యారు. కాలనీ వాసులు వీలైనంత సహాయం చేశారు. సమీపంలో ఉన్న ఓ ఆర్ఎంపీ కుమారి ప్రతి నిత్యం శ్రీనివాసరెడ్డికి వైద్య సేవలు అందిస్తోంది.

కుటుంబ పోషణ భారం

గతంలో మూడు పూటల తిండి తింటున్న శ్రీనివాసరెడ్డి కుటుంబం ప్రస్తుతం ఒక్క పూట భోజనానికి కూడా అల్లాడిపోతుంది. చేతిలో రూపాయ లేకపోవడంతో ఒక పూట వండితే.. మరో పూట ఆ కుటుంబం పస్తులు ఉంటుంది. పెద్ద కుమార్తె లోహితను సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు పంపడంతో ఆ బిడ్డ పాఠశాలలోనే భోజనం చేసి ఇంటికి వస్తుంది. సాయంత్రం ఏదో ఉన్నంతలో టిఫిన్‌తో కడుపు నింపుకుంటుంది. పస్తులతో ఉంటున్న పద్మజ సైతం తన ఏడు నెలల చంటి బిడ్డ నమృతకు తల్లిపాలు పట్టలేకపోతోంది. దీంతో ఆ చిన్నారి పాల కోసం అలమటిస్తుంటే.. కనీసం పాలు కొని తాగించలేని దయనీయ స్థితిలో పద్మజ కుమిలిపోతుంది. గత కొద్ది రోజుల వరకు పద్మజకు అంగన్‌వాడీ కేంద్రం నుంచి బాలింత కింద కాస్త బియ్యం, పప్పులు ఇచ్చేవారు. ప్రస్తుతం అవి కూడా తగ్గించి నమృతకు పోషకాహారం అందిస్తామని చెప్పడంతో ఆ తల్లిబిడ్డల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రతి నిత్యం కన్నీళ్లు తాగుతూ.. క్షుద్బాధను దిగమింగుతూ బతుకు ఈడ్చుతోంది.

అప్పుల బాధలు.. అద్దె వెతలు

శ్రీనివాసరెడ్డికి వైద్యం చేయించేందుకు చేసిన అప్పులు తీర్చాలని కొందరు ప్రతి నిత్యం ఇబ్బంది పెడుతుంటే.. ఉంటున్న రేకుల ఇంటికి అద్దె కూడా కట్టలేక పద్మజ మానసికంగానే కాదు.. మనోధైర్యం చాలక కుంగిపోతోంది.

దాతల కోసం ఎదురుచూపు

శ్రీనివాసరెడ్డి కుటుంబ దీన పరిస్థితిని తెలుసుకున్న ప్రతి ఒక్కరు తమకు చేతనైన సాయం చేయడం, కన్నీరు కార్చడమే తప్ప ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. మానవత్వంతో దాతలు ఎవరైనా స్పందిస్తే తన ఇద్దరు బిడ్డల ఆకలి తీరుతుందని పద్మజ కన్నీటి పర్యంతమైంది. తన కుటుంబాన్ని ఆదుకుంటారని మానవతా సాయం కోసం ఎదురు చూస్తోంది. ఎవరైనా దాతలు శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని ఆదుకోవాలనుకుంటే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, కోవూరు పద్మజ పేరుతో ఉన్న ఖాతా నంబరు 190 12070248 లో సహాయం చేయగలరని చేతులు జోడించి వేడుకుంది.

ఊరు ఒక్కటే.. పేర్లు రెండు!


పాతనాలపాడుగా రికార్డుల్లో నమోదు అయి ఉన్న కమ్మవారిపల్లి గ్రామం

- డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో వైచిత్రి
- కొత్త వారికి తికమకే

వెంకటగిరి :

ప్రతి గ్రామం పేరు వెనుక గతంలో ఏదో ఒక నేపథ్యం ఉండేది. కాలక్రమేణా వాడుకలో మరో పేరు ప్రాచుర్యంలోకి వచ్చేది. ఈ క్రమంలో వెంకటగిరి నియోజకవర్గంలోని డక్కిలి మండలంలో ఎనిమిది గ్రామాలకు రెండు వంతున పేర్లు ఉన్నాయి. బాలాయపల్లి మండలంలో ఓ గ్రామానికి రెండు పేర్లు ఉన్నాయి. చిన్న పిల్లలకు అసలు పేరు, ముద్దు పేరు ఉన్నట్లే పలు గ్రామాలకు రెండేసి పేర్లు ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల్లో ఒక పేరుంటే వాడుకలో మాత్రం మరొక పేరు ఉంటుంది. గతంలో ఈ ప్రాంతం రాచరిక పరిపాలన కొనసాగడమే ఇందుకు కారణంగా నిలుస్తోంది. వాటి పేర్లు ఆ గ్రామాలకు వచ్చే కొత్తవారిని అయోమయ పరిస్థితిలో పడేస్తుంటే మరో వైపు ఆ గ్రామస్తులే కొన్ని సందర్భాల్లో వాటి పేర్లు మర్చిపోయి తికమక పడుతుండటం విశేషం.

రెండు పేర్లు ఉన్న గ్రామాలివే

- వెంకటగిరి రాజుల్లో ఒకరైన కుమార యాచమనాయుడు పేరుపై ఇక్కడ వీరకుమార యాచసముద్రం అనే గ్రామం ఏర్పడింది. రెవెన్యూ రికార్డుల్లో ఆ పేరు కొనసాగుతున్నా ఆ గ్రామానికి కొత్తపల్లి అనే పేరు వాడుకలోకి వచ్చింది.
- రెవెన్యూ రికార్డుల్లో యల్లావజ్జలపల్లిగా ఉన్న మరో గ్రామం రాజుల కాలంలో బ్రాహ్మణుల అగ్రహారం కావడంతో బ్రాహ్మణపల్లిగా వాడకలోకి ఉంది
- గతంలో చేనేత వస్త్రాల తయారయ్యే పాతనాలపాడు, కొత్తనాలపాడు గ్రామాలను ప్రస్తుతం కమ్మవారిపల్లి, రామరాజుపల్లిగా పిలుస్తున్నారు.
- భత్రాజులకు నెలవైన కోనేశ్వరభట్లపల్లి గ్రామం మోపూరు గ్రామానికి తూర్పు భాగంలో ఉండటంతో తూర్పుపల్లిగా పేరొచ్చింది.
- చెన్నసముద్రం ప్రాంతంలో ముస్లింలు ఎక్కువగా ఉండటంతో తురకపల్లిగా ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది.
- గతంలో గొల్లపల్లి, ఉప్పరపల్లిగా ఉన్న గ్రామాలను రెవెన్యూ రికార్డుల్లో ఉప్పరపల్లిని నడింపల్లిగానూ మరో గొల్లపల్లిని డి ఉప్పరపల్లిగానూ నమోదు చేశారు
- బాలాయపల్లి మండలం జయంపులో ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌ను వెందోడుగా అంటారు. దీంతో ఆ గ్రామం రెవెన్యూ రికార్డుల్లో మాత్రం జయంపుగానే ఉన్నా.. రైల్వే రికార్డుల్లో మాత్రం వెందోడుగా ఉంటుంది.

ట్రాఫికర్


స్టోన్‌హౌస్‌పేట రోడ్డులో

- అలంకారప్రాయంగా సిగ్నలింగ్ వ్యవస్థ
- వాణిజ్య భవనాలకు పార్కింగ్ వసతి కరువు
- అయినా కార్పొరేషన్ అధికారుల అనుమతి
- కార్పొరేషన్, పోలీసుల మధ్య సమన్వయలోపం
- ఇష్టారాజ్యంగా రోడ్డుపైనే వాహనాల పార్కింగ్
- సిటీ బస్సులు, ఆటోలతో పరేషాన్
- కట్టడి చేయలేకపోతున్న ట్రాఫిక్ పోలీసులు
- నేడు ట్రాఫిక్ సలహా మండలి సమావేశం

నెల్లూరు సిటీ :

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం ప్రశ్నార్థకంగా మారింది. ఏళ్ల తరబడి ట్రాఫిక్ సమస్యతో నగరవాసులు విసుగెత్తిపోయారు. పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ప్రకటిస్తున్నా.. ఆచరణలో మాత్రం చూపలేకపోతున్నారు. నగరంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. నగరంలో ప్రధానంగా ఆటోలు, సిటీ సర్వీసుల దూకుడుతోనే ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. సిటీ బస్సులు, ఆటోలు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ప్రయాణికులను ఎక్కించడం, దింపుతున్నారు. దీనికి తోడు మితిమీరిన వేగంతో జనాన్ని ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. నగర పాలక సంస్థ, పోలీసు శాఖల మధ్య సమన్వయ కొరవడడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో నిత్యం వాహన చోదకులు ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొని ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సిగ్నల్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఒకటి, రెండు చోట్ల సిగ్నల్ వ్యవస్థ ఉన్నా నిర్వహణ లోపం కారణంగా అవి కూడా పనిచేయడం లేదు. నగరంలో ఎక్కువగా ట్రాఫిక్ సమస్య ఉదయం 8.30 నుంచి 1 గంట వరకు, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల మధ్య ఉంటుంది.

ఐలండ్స్‌తో ఇక్కట్లు

నగరంలో ప్రధాన రోడ్ల మధ్యలో రాజకీయ నాయకులు, ప్రముఖుల విగ్రహాలు మొత్తం 15కు పైగా ఉన్నాయి. ఏసీసెంటర్, నర్తకీ సెంటర్, గాంధీబొమ్మ, వీఆర్సీ, మద్రాస్‌బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, కేవీఆర్ పెట్రోలు బంకు, హరనాథపురం మినీబైపాస్‌రోడ్డు, వేదాయపాళెం తదితర ప్రాంతాల్లో విగ్రహాలు ఉన్నాయి. ఈ విగ్రహాలు చుట్టూ ఐలండ్స్ విస్తీర్ణం అధికంగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. కొన్ని విగ్రహాల వద్ద ఐల్యాండ్‌లను కార్పొరేషన్ అధికారులు తొలగించారు. కొన్ని విగ్రహాల వద్ద మాత్రం ఐల్యాండ్‌లు తొలగించేందుకు అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు విగ్రహాలు చుట్టూ ఉన్న ఐలండ్‌లు అడ్డంకిగా మారిందని ప్రజలు వాపోతున్నారు.

ఆటోలు, సిటీ బస్సుల ఇష్టారాజ్యం

ఆటో, సిటీ బస్సుల డ్రైవర్లు ఇష్టారాజ్యంగా రోడ్డు పైనే వాహనాలను నిలుపుతున్నారు. ఈ కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతుందని గ్రహించకుండా ఆటోల్లో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు పోటీ పడుతుంటారు. ఎవరైనా వారిని ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యం చేస్తున్న ఘటనలు ఉన్నాయి. పోలీసులు కూడా మామూళ్లు తీసుకుంటూ మిన్నకుండిపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. నెల్లూరు నగర పరిధిలో మొత్తం 26 వేలు ఆటోలు తిరుగుతుండటం గమనార్హం. పోలీసులు లెక్కల్లో మాత్రం 7 వేలు ఆటోలు మాత్రమే తిరుగుతున్నట్లు ఉంది.

పార్కింగ్ పరేషాన్

నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యకు తగిన విధంగా రహదారులు విస్తరించడం లేదు. భారీ షాపింగ్ మాల్స్, దుకాణాలు, హోటల్స్ భవనాల్లో సెల్లార్లు ఏర్పాటు చేయకపోవడంతో వాహనాలు పార్కింగ్ చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సెల్లార్లులో వ్యాపార దుకాణాలు కొనసాగిస్తున్నారు. వాహనాలు పార్కింగ్ రోడ్లు పైనే చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి సెల్లార్‌ల్లో దుకాణాలు తొలగించి పార్కింగ్ వసతి కల్పిస్తే కొంత ట్రాఫిక్ ఇబ్బంది మెరుగుపడుతోంది.

సిటీ	: నెల్లూరు నగరం
కుటుంబాలు	: 1.30 లక్షలు
జనాభా	: 8 లక్షలు
రోడ్ల పొడవు	: 600 కి.మీ
ప్రధాన రోడ్ల పొడవు	: 45 కి.మీ
కార్లు	: 15 వేలు
బైక్‌లు	: 2.50 లక్షలు
ఆటోలు	: 26 వేలు

సిబ్బంది కొరత

నెల్లూరు నగరంలో సౌత్, నార్త్ ట్రాఫిక్ పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. సౌత్‌స్టేషన్ పరిధిలో డీఎస్పీ రామారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ జరుగుతుంది. నార్త్ స్టేషన్ పరిధిలో సీఐ వెంకటరావు ఆధ్వర్యంలో జరుగుతుంది. వీరి పరిధిలో ఐదుగురు ఎస్సైలు ఉన్నారు. నార్త్ స్టేషన్ పరిధిలో 57 మంది కానిస్టేబుల్స్ ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 29 మంది మాత్రమే ఉన్నారు. సౌత్‌స్టేషన్ పరిధిలో 60 మంది కానిస్టేబుల్స్ ఉండాల్సి ఉండగా 23 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. సౌత్, నార్త్ పరిధిలో 16 మంది హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. అయితే సిబ్బంది కొరత ఒకటైతే.. వాహనాల తనిఖీ పేరుతో ట్రాఫిక్ సమస్యలను గాలికొదిలేస్తున్నారే విమర్శలు ఉన్నాయి. వాహన చోదకులకు జరిమానాలు విధించేందుకు చూపే శ్రద్ధ, ట్రాఫిక్‌పై లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడు ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సమస్య ప్రధానమైంది. ఈ క్రమంలో ఎస్పీ రామకృష్ణ ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా గురువారం కస్తూరిదేవి కళాక్షేత్రంలో ట్రాఫిక్ అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పోలీసుశాఖతో పాటు కార్పొరేషన్, రెవెన్యూ, ఆర్టీఓ, ఆర్టీసీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొంటారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని ఎస్పీ రామకృష్ణ ప్రకటించారు.


ఆత్మకూరు బస్టాండు వద్ద


మద్రాసు బస్టాండు కూడలి వద్ద

ట్రాఫిక్ సమస్య ఎక్కడ ఎలా ఉందంటే

ఆత్మకూరు బస్టాండ్..

నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద స్టాన్‌హౌస్‌పేట నుంచి నగరంలోకి, నగరంలోని స్టాన్‌హౌస్‌పేటలోకి వెళ్లేందుకు మార్గం ఉండేది. దీంతో అప్పుడు ట్రాఫిక్ సమస్య అంతగా ఉండేది కాదు. ఎప్పటికప్పుడు వాహనాలు నిలుపదల లేకుండా వెళుతుండేవి. అయితే పోలీసులు పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బ్యారికేడ్లు వేసి పూల మార్కెట్ మీదుగా వాహనాలను మళ్లించారు. దీంతో రోడ్డు చిన్నది కావడంతో మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

పరిష్కారం ఇలా..

పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద బ్యారికేడ్లు తొలగించి ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది. ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఆటోలు రోడ్లుపై అడ్డదిడ్డంగా నిలుపుతుంటారు. ఇదే ట్రాఫిక్ ఇబ్బందికి ప్రధాన కారణం. ఆటోలు పార్కింగ్‌కు ప్రధాన కూడలి కాకుండా కొంచెం ముందు వైపు నిలుపుకునేందుకు అనుమతులు ఇస్తే ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఉండవు. టౌన్ బస్సులు సైతం పోటీ పడి డ్రైవర్లు రోడ్లు పైనే నిలుపుతుంటారు. వారికి కూడా మార్గదర్శకాలు ఇస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కారం సులువుగా ఉంటుంది.

స్టాన్‌హౌస్‌పేట..

నిత్యావసరాలు ఎగుమతులు, దిగుమతులు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో స్టాన్‌హౌస్‌పేట ముఖ్యమైంది. ఇక్కడి నుంచి జిల్లా నలుమూలలకు నిత్యావసరాలు సరఫరా జరుగుతోంది. అయితే ఈ ప్రాంతంలో రాత్రి 10 నుంచి ఉదయం 8 గంటల వరకు, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు లారీలకు అనుమతి ఉంటుంది. అయితే వ్యాపారులు పోలీసులకు మామూళ్లు భారీగా ముట్టచెప్పడంతో నిబంధనలు అతిక్రమించి భారీ వాహనాలకు అనుమతులు ఇస్తున్నారు. దీంతో స్టాన్‌హౌస్‌పేటలోని పప్పుల వీధిలో ట్రాఫిక్ నిత్యం ఉంటుంది.

ఇలా చేస్తే..

నిబంధనల ప్రకారం వాహనాలు అనుమతికి కేటాయించిన సమయంలోనే స్టాన్‌హౌస్‌పేటలోకి లారీ, భారీ వాహనాలు అనుమతించాలి. స్థానిక పోలీస్‌స్టేషన్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పప్పులవీధిలో వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలి.

ట్రంకురోడ్డు...

నెల్లూరులో ప్రధాన షాపింగ్ మాల్స్, దుకాణాలు ఉండే ప్రాంతం ట్రంకురోడ్డు. ఇక్కడకు జిల్లా నలుమూలల నుంచి దుస్తులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. దీంతో కార్లు, బైక్‌లు దుకాణాలు ముందు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తుంటారు. పలు దుకాణాలకు పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లు పైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో అటుగా వెళ్లే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గాంధీబొమ్మ సెంటర్‌లో ట్రాఫిక్ సిగ్నెల్స్‌ను నిర్వహణ లేదు.

ఇలా చేస్తే..

ట్రంకురోడ్డులోని భారీ షాపింగ్ మాల్స్, దుకాణ యజమానులకు సూచనలు ఇవ్వాలి. రోడ్లపై వాహనాలు నిలపకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలి. వాహనాలు నిలిపితే యజమానులే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించాలి. దీంతో కొంత మేర ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోతుంది. కార్పొరేషన్ అధికారులు కూడా రోడ్లు వెడల్పుకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

వీఆర్సీ సెంటర్...

వీఆర్సీ సెంటర్‌లో కళాశాలలు, కంప్యూటర్ కోర్సులకు సంబంధించి ఇన్‌స్టిట్యూట్‌లు ఎక్కువగా ఉంటాయి. నగరం నడిబొడ్డున ఉండే వీఆర్సీ సెంటర్‌లో ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు జరుగుతుంటాయి. దీంతో ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటుంది. అయితే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మద్రాసు బస్టాండ్ నుంచి వీఆర్సీ, వీఆర్సీ నుంచి మద్రాసు బస్టాండ్ వైపు 'వన్‌వే' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో ఆటోలు, సిటీ బస్సులు ఇష్టారాజ్యంగా నిలపడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.

ఇలా చేస్తే..

ఆటోలు, బస్సులు ఎక్కడపడితే అక్కడ రోడ్డుపై నిలబడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ పోలీసులు విధిగా విధులు నిర్వహించే విధంగా చూడాలి. రాస్తారోకోలు, ధర్నాలు జరిగే సమయంలో పోలీసులు వాహనాలు దారి మళ్లించడంలో చొరవ చూపాలి.

మద్రాసు బస్టాండ్...

ఈ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ ఉంది. ఇక్కడ ఎక్కువగా ఉదయం సమయంలో ట్రాఫిక్ ఉంటుంది. సమీపంలో హోటల్స్ ఉండటంతో కార్లు, బైక్‌లు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తుంటారు. దీంతో రోడ్లు వెడల్పు తక్కువై వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది.

ఇలా చేస్తే..

మద్రాసు బస్టాండ్ వద్ద హోటల్స్ ఉండటంతో ఎక్కువగా మధ్యాహ్నం, సాయంత్రం వేళ ట్రాఫిక్ సమస్య ఉంటుది. ఈ ప్రాంతంలో ప్రత్యేకంగా ట్రాఫిక్ సిబ్బందిని విధులు నిర్వహిస్తే సమస్యను పరిష్కరించవచ్చు. రోడ్లపై కార్లు పార్కింగ్ చేయనీయకుండా చర్యలు తీసుకోవాలి.

చిన్నబజారు..

చిన్నబజారులో బంగారు, వస్త్ర దుకాణాలు ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ వీధులు చిన్నవిగా ఉంటాయి. గతంలో చిన్నబజారు రోడ్డు వన్‌వేగా ఉంది. ప్రస్తుతం పోలీసులు విధులు నిర్వహణ లోపం కారణంగా వాహనాల రాకపోకలు ఇష్టారాజ్యంగా జరుగుతుంది. దీంతో చిన్నకారు,ఆటోలు ఎదురెదురుగావచ్చినా వాహనాలు రాకపోకలకు అంతరాయడం ఏర్పడుతుంది. దీంతో అర కిలోమీటరు పొడవునా వాహనాలు నిలిచిపోతున్నాయి. ట్రాఫిక్ తొలగేందుకు గంటల వ్యవధి పడుతుంది.

ఇలా చేస్తే..

చిన్నబజారులో నిత్యం వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. ఒకటో నగర పోలీస్‌స్టేషన్ నుంచి ములుమూడి బస్టాండ్ వరకు వన్‌వే ఏర్పాటు చేయాలి. ఇద్దరు లేక ముగ్గురు ట్రాఫిక్ సిబ్బందిని పెట్టాలి.